







సోమవారం 21, అక్టోబర్ 2024 | 8 పేజీలు





# పేరుకే పెద్దాసుపత్రి..

- రాత్రి వేళల్లో అందుబాటులో ఉండని వైద్యులు
- వైద్యం అందని కారణంగా మరణం
- రోగుల పట్ల నిర్లక్ష్య ధోరణి
- ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేటు వ్యక్తుల పెత్తనం

వివరాలు 2లో..

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- చర్ల మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం పెద్దాసుపత్రి అనే పేరుకే తప్ప ప్రజలకు సరైన వైద్య సేవలు అందించడంలో విఫలమవుతున్నది. ఆసుపత్రిలో ముగ్గురు వైద్యులు కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్నప్పటికీ రాత్రివేళల్లో అత్యవసర పరిస్థితుల్లో రోగులకు ముగ్గురు వైద్యులలో కనీసం ఒక్కరు కూడా అందుబాటులో ఉండడంలేదు. మరీ అత్యవసరమైతే నర్సింగ్ సిబ్బంది చరవాణి ద్వారా వైద్యులను సంప్రదించి చికిత్స చేస్తున్నారు. నర్సింగ్ సిబ్బంది కూడా వైద్యుల బాటలోనే తమకు కేటాయించిన విధులను అప్రెంటిస్ చేయడానికి వచ్చిన నర్సింగ్ విద్యార్థినులతో చేపిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు సిబ్బంది రోగులను కావాలనే ప్రైవేటు మెడికల్ షాపులకు పంపుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. దీనికి తోడు ఆసుపత్రిలో ప్రైవేటు వ్యక్తుల పెత్తనం కొనసాగుతుందనే ఆరోపణలు కూడా ఉన్నాయి. తహసిల్దార్ కార్యాలయం ఏరియాలో ఉన్న ఒక ప్రైవేటు మెడికల్ షాపు యజమాని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నీ తానై వ్యవహరిస్తున్నాడని స్థానిక ప్రజలు అంటున్నారు.




## కళ్లోజిని పరామర్శించిన టియూడబ్ల్యూజే (143) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అల్లం నారాయణ, మారుతి సాగర్

### కళ్లోజి జయమ్మ చిత్ర పటానికి ఘన నివాళి




లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )- తల్లిని కోల్పోయి శోకసంద్రంలో ఉన్న సీనియర్ జర్నలిస్టు, టియూడబ్ల్యూజే టిజేఎఫ్ హెచ్-143 యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కళ్లోజి శ్రీనివాస్ కు తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్, టియూడబ్ల్యూజే(టిజేఎఫ్) హెచ్ - 143 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్, కోశాధికారి, హైదరాబాద్ సిటీ ప్రెసిడెంట్ యోగి, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రమణకుమార్ మనోధైర్యం కల్పించారు. 2లో




## స్ట్రెస్ మేనేజ్మెంట్ ఇన్ పర్సనల్ లైఫ్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్" అవగాహనా కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

కొత్తగూడెం క్రైమ్ ,సూర్య (మేజర్ న్యూస్ )- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సూచనల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు , సిబ్బందికి వ్యక్తిగత జీవితంలో, ఉద్యోగ జీవితంలో పని ఒత్తిడిని ఏ విధంగా తగ్గించుకోవాలో తెలియజేసే విధంగా ఆదివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని పీఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు. 2లో

# మిథ్యా శాఖాధికారి మీకిది తగునా?

- మధ్యతరగతి పిల్లలకు అధికారి అక్రమాల శాపం
- విద్యకు దూరమైన పేద విద్యార్థులు

2లో..




తల్లాడ సూర్య మేజర్ న్యూస్:- పేద, దనిక అనే తేడా లేకుండా...ఎందరో అణగారిన బిడ్డలను అక్కున చేర్చుకుని అక్షరాలు నేర్పిన పాఠశాల నేడు కొంతమంది అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల తన మనుగడనే ప్రశ్నార్థకంగా మార్చుకుంది.కొన్ని ఏళ్ల పాటు బుడిబుడి అడుగుల బోసినవ్వల పిల్లలతో మురిసి, విద్యాబుద్ధులు నేర్పిన బడి నేడు విద్యార్థులు లేకుండా చేసిన అధికారుల తీరుతో మూగబోయింది. ఎంతోమంది మేధావులను తయారుచేసిన ఖార్కాణ నేడు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. వేలకు వేలు ఫీజులు కట్టి ప్రైవేట్ పాఠశాలలో చదవలేని తమను అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు కూడా రాకుండా చదువుకు దూరం చేశారని విద్యార్థులు "ఏదయ్యా మీదయ మా మీద లేదు... 2లో

సూర్య
www.suryaa.com
సోమవారం 21, అక్టోబర్ 2024

# పేరుకే పెద్దాసుపత్రి

మొదటి పేజీ తరువాయి

ఇలా ప్రైవేటు వ్యక్తుల పెత్తనంతో నడుస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటల వైద్య సేవలు మాత్రం లేవని, కేవలం పగటి సమయాల్లో మాత్రమే వైద్యులు తమ సేవలను అందిస్తున్నారని రాత్రి సమయంలో అత్యవసరమైతే తమ పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**పేరుకే ముగ్గురు వైద్యులు..**

మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో ఒక ఎంబిబిఎస్, ఇద్దరూ దంత వైద్యులు మొత్తం ముగ్గురు వైద్యులు కాంట్రాక్టు పద్ధతిలో వైద్య సేవలు అందిస్తున్నప్పటికీ వారిలో ఏ ఒక్కరూ రాత్రి వేళల్లో విధులకు హాజరవ్వడం లేదని, 8 గంటలకు ఒకరు చొప్పున షిఫ్టు ప్రకారం విధులు నిర్వహించవలసిన డాక్టర్లు ముగ్గురు పగటివేళకే పరిమితమయ్యారని మండల కేంద్రంలోని ప్రజలు చెబుతున్నారు. ఈ విషయాలను ప్రశ్నించిన ప్రజలపై సిబ్బందితోపాటు ఆసుపత్రిలో హల్ చల్ చేస్తున్న షాడో వ్యక్తి కూడా గొడవలకు దిగుతున్నాడని వారు అంటున్నారు. ప్రభుత్వం నుండి వేతనం తీసుకునే వైద్యులకు నైట్ షిఫ్ట్ డ్యూటీలు లేవు కానీ అప్రెంటిస్ చేయడానికి వచ్చిన నర్సింగ్ విద్యార్థులకు మాత్రం నైట్ షిఫ్టు డ్యూటీలు వేయడం గమనార్హం.

**వైద్యం అందక.....పోతున్న ప్రాణాలు**

చర్ల మండలం లెనిన్ కాలనీ గ్రామానికి ఆరు నెలల పసికందు అనారోగ్యంతో బాధపడుతుండడంతో తల్లిదండ్రులు మండల కేంద్రంలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రానికి అర్ధరాత్రి వేళ తీసుకురాగా ఆసుపత్రిలో వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో భద్రాచలానికి తరలించారు అక్కడ కూడా అదే పరిస్థితి ఎదురవడంతో వైద్యం సమయానికి అందక పసికందు ప్రాణాలు కోల్పోయింది. చర్ల ఆసుపత్రిలో రాత్రి సమయంలో వైద్యులు ఉండి తమ పాపకు వైద్యం అందించి ఉంటే తమ బిడ్డ తమకు దక్కేదని తల్లిదండ్రులు కన్నీరు మునీరుగా విలపిస్తున్నారు. రాత్రి వేళల్లో పాము కరిచినా, పాయిజన్ కేసు అయినా నర్సింగ్ సిబ్బంది మాత్రమే చికిత్స అందిస్తున్నారని, అలాంటప్పుడు వైద్యులు ఎందుకని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. జిల్లా వైద్యాధికారులు స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేటు వ్యక్తుల ప్రమేయం లేకుండా 24 గంటలూ ప్రజలకు వైద్యసేవలు అందేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# కళ్లోజిని పరామర్శించిన టియూడబ్ల్యూజే (143) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు అల్లం నారాయణ, మారుతి సాగర్



మొదటి పేజీ తరువాయి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని హేమచంద్రాపురం గ్రామంలోని కళ్లోజి శ్రీనివాస్ నివాసంలో కళ్లోజి జయమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం కళ్లోజి శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు చంద్ర నరసింహారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫీ, టెంజు అధ్యక్షులు వట్టికొండ రవి, మన తెలంగాణ స్టాఫర్ క్రాంతి కుమార్, సూర్య సీమకుర్తి రామకృష్ణ, ప్రజాజ్యోతి అశోక్, కెరటం శ్యామ్, జనం సాక్షి పురుషోత్తం, చింతల చిరంజీవి, మొగిలి, డాక్టర్ తరుణ్, ప్రేమ్ సాగర్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మిథ్యా శాఖాధికారి మీకిది తగునా?

మొదటి పేజీ తరువాయి



ఇంత నిర్లక్ష్యమా,ఇది మీకు తగదు" అంటూ వందేమాతరం సినిమాలోని పాట పాడుకుంటూ రోడ్డెక్కాల్సిన స్థితి తీసుకువచ్చారు.అచ్చం ఆ సినిమాలోని సీను మాదిరి అలాంటి దుర్వ్యవస్త ఎదురైంది తల్లాడ మండల పరిధిలోని ముద్దునూరు గ్రామంలోని పేద విద్యార్థులకు... గ్రామంలోని రంగాపురం రోడ్డులో గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఐదో తరగతి వరకు ఉన్న ఈ ప్రాథమికోన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో సుమారు పదిమంది విద్యార్థులకు గాను ఇద్దరు టీచర్లు వున్నారు.ఇందులో ఒక ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ (సోషల్).గత రెండు సంవత్సరాలుగా పోస్ట్ ఉన్నప్పటికీ ఆయన బోధించే తరగతులు ఆ పాఠశాలలో లేకపోవడం వల్ల ఆ ఉద్యోగి ఉద్యోగం చేయడు,వేతనం అందుకోడు.మిగిలింది ఆ పాఠశాలకు ఒక్క పంతులు గారు.ఆ వున్న ఒక్క మాష్టర్ నీ విద్యా సంవత్సరం మొదట్లో ప్రభుత్వం బదిలీ చేసింది.ఆ సమయంలో ఆ పాఠశాలలో సుమారు తొమ్మిది మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారు.నిబంధనల ప్రకారం కొత్త వారు వచ్చేవరకు పాత పంతులు గారిని రిలీవ్ చేయకూడదు.ముద్దునూరులోని ప్రాథమికోన్నత పాఠశాల కి కొత్త సార్ రాకున్నా మండల విద్యా శాఖాధికారి మాత్రం ఎవరు ఏమైపోతే నాకేంటి, నాకు పబ్బం గడిచిందా లేదా అన్నట్టు వ్యవహరించి పాత పంతులను జులై 1న రిలీవ్ చేసి పేద పిల్లలను విద్యకు దూరం చేశాడనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.దీంతో దిక్కుతోచని స్థితిలో ఏం చేయాలో అర్థం కాక,విధిలేని పరిస్థితుల్లో విద్యార్థుల తల్లి దండ్రులు చార్జీల కోసం వడ్డీకి తెచ్చి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పక్క ఊరి పాఠశాలకు ఆటోల ద్వారా పంపుతున్నారు.పేదవాడికి చదువు దూరం కాకూడదన్న ప్రభుత్వ ఆశయాన్ని సదరు అధికారి తుంగలో తొక్కి,కనీసం పాఠశాలలో విద్యను బోధించే ఉపాధ్యాయుడు లేకుంటే విద్యను అభ్యసించే పిల్లల పరిస్థితి ఏమిటి అని కనీస ఆలోచన లేకుండా తన అవసరాలు తీర్చుకుంటున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.మరొక విచిత్రం ఏమిటంటే గత విద్యా సంవత్సర హయాంలో అమ్మ ఆదర్శ పాఠశాలకు ఎంపికైన ఆ పాఠశాలలో లక్షలు వెచ్చించి మౌలిక వసతులు కల్పించి,పేద పిల్లల భవిష్యత్తును కాలరాశి,పాఠశాల చరిత్రను ముగించిన ఘనత విద్యాశాఖ అధికారులదేనని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పసివయసులోనే విద్యార్థుల బంగారు భవిష్యత్తుపై విషం చిమ్మిన అధికారి నిర్ణయం వెనుక జరిగిన మతలబు ఏమిటని గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు.ఇప్పటికైనా ఆ అధికారి పాఠశాలకు పంతుల్ని పంపించాలని స్థానికులు కోరుకుంటున్నారు. లేని పక్షంలో గ్రామస్తుల సహకారంతో విద్యార్థుల తల్లిదండ్రులు ధర్నా చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని హెచ్చరిస్తున్నారు.

# నిశ్చాయతాంబూల తాంబూలా వేడుకల్లో తుళ్లూరి బ్రహ్మయ్య



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ సత్యప్రకాష్ కుమారుడి నిశ్చాయతాంబూల వేడుకల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొని వధూ–వరులను ఆశీర్వాదించారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత,మండల కాంగ్రెస్ నాయకులు ముత్తినేని వాసు, వేములపల్లి కృష్ణర్జునరావు, రమేష్, వలబోజు మురళీకృష్ణ,నంబూరి వెంకన్న,రాగి అరుణాచారి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దిశ జిల్లా కమిటీ సభ్యురాలుగా సొంగా ఏసుమణి







**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )–** జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ పర్యవేక్షణలో ఆదివారం జరిగిన దిశా కమిటీ సమావేశంలో మండల పరిధిలోని మల్కారం లోని లచ్చాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు సొంగా ఏసు మణిని దిశా కమిటీ సభ్యురాలుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి అభ్యర్థులను గెలుపు బాటలో నడిపించిన యేసు మణి సేవలను గుర్తించి దిశా కమిటీలో స్థానం కల్పించిన జిల్లా పార్లమెంటు రామ సహాయం రఘురామిరెడ్డికి, అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు, ఏసు మణి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ క్రమంలోనే ఏసు మణి చేస్తున్న సేవలపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే జారేఆదినారాయణ జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ దిశ కమిటీ లో సభ్యురాలుగా ఎన్నుకొని ప్రజా సేవను ముమ్మరం చేసే దిశలో దిశా కమిటీల భాగస్వామ్యం కల్పించినట్లు దిశా కమిటీ సభ్యురాలు ఏసు మణి తెలిపారు అంతేకాకుండా తనపై నమ్మకం ఉంచి బాధ్యతను అప్పగించిన దిశా కమిటీకి శాసనసభ్యులు జారే ఆదినారాయణ కు మండల కాంగ్రెస్ నాయకులకు, జిల్లా మహిళా సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# స్ట్రెస్ మేనేజ్మెంట్ ఇన్ పర్సనల్ లైఫ్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్" అవగాహనా కార్యక్రమం

మొదటి పేజీ తరువాయి

ఇటీవల జిల్లా పోలీస్ శాఖలో జరుగుతున్న కొన్ని సంఘటనల దృష్ట్యా పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది మరియు అధికారులలో మానసికంగా దృఢంగా ఉండేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కొత్తగూడెం డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో నిపుణులైన జవ్వాది వెంకటేశ్వరరావు అధికారులు మరియు సిబ్బందికి ఒత్తిడిని తగ్గించుకోవడంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది , అధికారులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని సూచించారు.ఎంత పెద్ద సమస్యనైనా పరిష్కరించుకునే విధంగా మార్గాలను ఎంచుకుని ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. విధుల నిర్వహణలో భాగంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.చిన్న చిన్న సమస్యలకే ఒత్తిడిని పెంచుకుని అనవసరంగా ఆరోగ్య సమస్యలు తెచ్చుకోవద్దని తెలిపారు.పనులను వాయిదా వేయకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటే ఒత్తిడి పెరిగే



అవకాశం ఉండదని తెలియజేసారు.శారీరకంగా కూడా దృఢంగా ఉండేటందుకు ప్రతిరోజు వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,కొత్తగూడెం 3టౌన్ సీఐ శివ ప్రసాద్ ఇతర పోలీసులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ సుదర్శన్‌పై హత్యాయత్నం కేసులో ముగ్గురి అరెస్ట్

ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–ఈనెల 17 రాత్రి జర్నలిస్ట్ సుదర్శన్ పై మారణా యుధాలతో దాడి జరిపి అత్యాయత్నం చేసిన కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు ఇల్లందు డిఎస్పి చంద్రభాను తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో రెడ్డి బోయిన వంశీకృష్ణ, మూచకుర్తి ప్రేమ్ కుమార్, ఎడారి ఉదయ్ కుమార్ లు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 21, అక్టోబర్ 2024

# కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలన్నీ... ప్రజా వ్యతిరేకత విధానాలే




నిరసనగా కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసిన టిఆర్ఎస్

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు రైతులకు ఇచ్చిన హామీలన్ని తుంగలో తొక్కి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ధ్వజమెత్తారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు దిండిగాల రాజేందర్ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ ఆవరణలో జరిగిన నిరసన దీక్షలో ఆమె మాట్లాడారు. బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యములో పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు ,రైతులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వ పై పెద్ద ఎత్తున నిరసనను తెలిపారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, దేవి లాల్ నాయక్, 11వార్డు కౌన్సిలర్ జె కె. శీను. ఇల్లందు మండలం ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర్ బావు సింగ్, ఇల్లందు మండల అధ్యక్షుడు శీలం రమేష్, ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, పరుచూరి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ. దాసం ప్రమోద్, పట్టణ కమిటీ, అబ్దుల్ నబీ,ఎండి జబ్బార్,ఏంటెక్ మహేందర్, రాచపల్లి శీను, సన రాజేష్ తెలంగాణ ఉద్యమ నాయకులు ఆదూరి రవి, కాసాని హరి ప్రసాద్ యాదవ్, ఎలమందల వాసు, కడగంచి వీరస్వామి, కావేటి రమేష్, ఇల్లందు మండల ఇంచార్జ్ యులమంది రవి, ఇల్లందు మండల ఉపాధ్యక్షుడు దేరంగుల పోశం, చాంద్ పాషా, మునిగంటి శివ,రామ్ లాల్ పాసి, కిషన్ పాసి, సయ్యద్ బాబా, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్కే ఘాజీ, ఎస్కే సర్దార్, బి సత్యనారాయణ, గడ్డి శీను, ఈదుల ముత్తయ్య,ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు, నెమలి ధనలక్ష్మి, గంద్రతి చంద్రావతి, నారాయణమ్మ, మాజీ ఎంపీటీసీ పూనం లింగమ్మ,భూకే సురేష్.అజ్మీర కవిత,బోడ రమేష్, అజ్మీర మంజి, మంచాల జాన్ బాబు, నునవతులస్కర్, గూగులోతు బాలు, ఆంగోత్ మంగీలాల్, బానోత్ భద్రం, ములుగుండు ఉపేందర్రావు, వజ్జ జ్యోతి, వర్ష అను సూర్య, పాలబు బాలకృష్ణ, పాలోబు, బొగ్గులు, సాయన్న, శీను, గడ్డం వెంకట్, గౌడ్ కోంద్రు రవికాంత, బోడ బాలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో బీటీ రోడ్డుకు నిధులు మంజూరు



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రమైన బూర్గంపాడు లోని గౌతమీపురం కాలనీ ముత్యాలమ్మ గుడి నుండి సోంపల్లి వరకు సుమారు కోటి రూపాయల వ్యయంతో బీటీ రోడ్ నిర్మాణానికై పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నిధులు మంజూరు చేయించడంతో పాటు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇటీవల రైతులు, ప్రజలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను కలిసి సమస్యను వివరించగా అందుకు స్పందించి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంతో రైతులు, ప్రజలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి పార్టీ కార్యకర్తలు అభినందనలు తెలియజేశారు.

# బ్రిలియంట్ అధినేత బిఎన్ఆర్‌కు నంది అవార్డు ప్రధానం



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)** –హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వ బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జీసీఎస్ వల్లూరి, ప్రగతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన అవార్డు ప్రధానోత్సవంలో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్ఆర్ రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మక నంది అవార్డు దక్కింది. వల్లూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, సంఖ్యాశాస్త్రజ్ఞులు దైవజ్ఞ శర్మ, సినీ ఆర్టిస్టుల చేతులమీదుగా బీఎన్ఆర్ దంపతులు ఈ అవార్డును అందుకున్నారు. అనంతరం బీఎన్ఆర్ దంపతులను అతిథులు శాలువాతో సత్కరించారు. విద్యారంగంలో విశేష సేవలందిస్తూ విద్యార్థుల ఉన్నతిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బీఎన్ఆర్ కు నంది అవార్డు దక్కడం పట్ల పలువురు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణను అప్పుల రాష్ట్రంగా చేసింది బి.ఆర్.ఎస్ పార్టీ

మాజీ వైస్ ఎంపిపి బెతం రామకృష్ణ



**ఆశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని మాజీ ఎంపిటిసి గీతం రామకృష్ణ అన్నారు. ఫామ్ హౌస్ దొర 10 ఏళు పాలించి, పైసా అప్పు లేని రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పును తెలంగాణ ప్రజల నెత్తిన మోపిన ఘనకార్యానికి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నెల అక్షరాల 7500 కోట్లు వడ్డీని చెల్లించుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు కుంటుబడకుండా యధావిధిగా మెరుగైన పాలనపై దృష్టి పెట్టి చేస్తూ ఉంటే టిఆర్ఎస్ పార్టీ నాయకులు కొంతమంది ఉనికిని కోల్పోతామన్న భయంతో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రయత్నంచేస్తున్నారని, ఆత్మసాక్షి ఉన్ననాయకుడు ఎవరైనా ఒకటే ఆలోచించాలి కెసిఆర్ 10 సంవత్సరాలు పాలించి ప్రజలకిచ్చిన హామీలను ఒకటి కూడా నెరవేర్చలేదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక సంవత్సరం కాకముందే ఇచ్చిన హామీలను మూడు వంతులు నెరవేర్చిందిఅని అన్నారు అనిఈ విషయాన్ని టిఆర్ఎస్ నాయకులు మరిచిపోయి గురివింద తన కింద నలుపుని ఎరగని విధంగా విమర్శలు చేసుకుంటూ పోతే ప్రజలు మిమ్మలను చీ కొడతారు. రేవంత్ రెడ్డి నీ, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను విమర్శించే నాయకులారా కాస్తంత నిజాన్నిమాట్లాడే విధానాన్ని అలవాటు చేసుకోండి ప్రజలకు దగ్గర అవ్వండి ప్రజలతో చి కొట్టించుకునే విధంగా విమర్శలు చేయకండి అని ఆయన అన్నారు.

# కల్లుగీత కార్మికుల నూతన కమిటీ ఎన్నిక



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలో మొండికుంట టి టి సి ఎస్ కల్లు గీత కార్మికకుల సంఘం అధ్యక్షుడిగా పొడిశేట్టి రాములు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సంఘం నాయకులు మండల అధ్యక్షుడు చలమల్ల కంట్లమయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు గంధసిరి ఉప్పలయ్య గౌడ్, కోశాదికారి గోపాగని సత్యనారాయణ, సంఘ సలహా దారు పొడిశెట్టి ఖాదర్, నాయకులు చలమల్ల రాములు, కొండా వీరయ్య, చలమల్ల ఉప్పలయ్య, జిల్లా అధ్యక్షులు అండెం గంగరాజు గౌడ్, నూతన గౌడ సంఘం అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

# బ్రోంజ్ మెడల్ సాధించిన ఎస్ఐ స్వప్న

ఎస్సై ను అభినందించిన జిల్లా ఉన్నతాధికారులు




**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) –** హైదరాబాద్ లో శాఖా పరంగా జరిగిన డ్యూటీ మీట్ లో చంద్రుగొండ ఎస్ఐ గంజి స్వప్న బ్రోంజ్ మెడల్ సాధించారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మోహంతి చేతులమీదుగా ఈ అవార్డును ఆదివారం హైదరాబాద్ లో ఆమె అందుకున్నారు. అలాగే ఎస్ఐ స్వప్న బ్రోంజ్ మెడల్ సాధించడంతో ఆమె ప్రతిభను గుర్తించిన ఉన్నతాధికారులు జాతీయస్థాయి మీట్ కు ఎంపిక చేశారు. జార?ండ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో ఆమె పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఎస్సై స్వప్న మాట్లాడుతూ ఉన్నతాధికారుల చేతులు మీదుగా బ్రోంజ్ మెడల్స్ తీసుకోవడం తనకెంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. అలాగే జార?ండ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోలీస్ డ్యూటీ మీటిలో కూడా తన ప్రతిభను కనబరిచి తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీ సత్తా కనబరుస్తానన్నారు. బ్రోంజ్ మెడల్ సాధించిన ఎస్సై ను ఉన్నతాధికారులకు, వివిధ రాజకీయ నాయకులు, అలాగే మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

# బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకి ప్రత్యేక అభినందనలు



**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలో రామంజవరం, పగిడేరు, కొత్త మల్లేపల్లి గ్రామాలకు రాకపోకలకు బ్రిడ్జి నిర్మాణ లేక గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు వర్షాకాలంలో అనేక ఇబ్బందులు పడ్డారు. కొన్ని ఏళ్ల తరబడి పరిష్కారం కానీ తమ సమస్యను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలో స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవ తీసుకొని రూ 1కోటి 50 లక్షలతో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకి ఆయా గ్రామాల ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

# అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కమల హారీష్ విజయం సాధించాలి




శ్యామల గోపాల ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాగం ప్రారంభం

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచలోని శ్యామల గోపాలం ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో జరగనున్న అమెరికా దేశ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న భారత దేశ సంతతికి చెందిన కమల హారీష్ విజయం సాధించాలని కాంక్షిస్తూ గొప్ప యాగం ప్రారంభమైంది. శ్యామల గోపాల ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ నిర్మాత, పలు సేవా కార్యక్రమాలను చేస్తున్న నల్ల సురేష్ రెడ్డి కి చెందిన హెచ్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఉదయం ఘనంగా యాగం ప్రారంభమైంది. తెలుగు రాష్ట్రాల నుండి విచ్చేసిన 35 మంది రుత్వికుల ఆధ్వర్యంలో పది రోజులపాటు యాగం జరుగుతుంది .ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులతో పాటు జిల్లాలోని ఎమ్మెల్యేలను ఆహ్వానించడం జరిగిందని నిర్వాహకులు నల్ల సురేష్ పెట్టి తెలిపారు.

## ప్రజావాణికి జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలి

### కలెక్టర్ జితేష్ వి . పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు.ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## మాలల మహా పాదయాత్రకు భారీగా తరలి రండి

### దళితుల ఐక్యతే మా ధ్యేయం

### మాల మహానాడు జిల్లా నాయకులు



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ దళితుల ఐక్యత కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు దళితరత్న పిల్లి సుధాకర్ నేతృత్వంలో జరగబోయే మాలల మహాపాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను జాతీయ మాలమహానాడు నాయకులు ఆవిష్కరించారు. ఆదివారం బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర గ్రామంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర, జిల్లా నాయకులు కరపత్రాలను ఆవిష్కరించి మహా పాదయాత్ర ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈనెల 25 నుండి భద్రాచలంలో ప్రారంభమవుతున్న మాలల మహా పాదయాత్రకు మాల సోదరులు సోదరీమణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి, పాదయాత్ర జిల్లా కమిటీ బాధ్యులు తోటమల్ల రమణమూర్తి, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు, పాదయాత్ర జిల్లా కమిటీ బాధ్యులు గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పాదయాత్ర జిల్లా కమిటీ బాధ్యులు పల్లంటి రమేష్, జిల్లా నాయకురాలు పాదయాత్ర జిల్లా కమిటీ సభ్యురాలు బోడ దివ్య, జిల్లా నాయకురాలు పాదయాత్ర జిల్లా కమిటీ సభ్యురాలు మద్దేటి జయ , బొజ్జ వెంకటేశ్వర్లు, సెనగ నరసింహారావు, శనగ నిర్మల, శనగలక్ష్మి, బర్ల నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌పై దాడి చేసిన వారిని శిక్షించాలని విలేకరుల ప్రదర్శన







**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ఇటీవల ఇల్లందులో నెట్ ఆ సుదర్శన్ అనే జర్నలిస్టుపై రౌడీముక్కలు దాడి చేసి గాయపరిచిన నేపథ్యంలో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పాల్వంచ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్లో నిరసన ప్రదర్శన చేపట్టిన అనంతరం పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల కొండలరావు, ఎస్ కె సుభాని, సీనియర్ జర్నలిస్టులు జైనుల్లా బు ద్దీన్, చంద్ర నరసింహారావు, అనుమలగుర్తి అబ్బురాం, పోటు పుల్లారావు,అల్లాడ రమేష్, కొండ్రు శ్రీనివాస్ ,నజీరుద్దీన్, రాం కిషోర్, వెంకటరావు ,రామచందర్ పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యల్లంకి చిన్న నాగేశ్వరరావు మనుమడు ధృవ చౌదరి మొదటి పుట్టినరోజు వేడుకను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు,సొసైటీ మాజీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.మండల కాంగ్రెస్ నాయకులు చిన్నారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్వనేని పుల్లారావు,కొండెం జోగారావు,పురస్తపురపు శీను,మోదుగు రామకృష్ణ,వేల్పుల నరసింహారావు,పోతురాజు నాగరాజు,పనితి వెంకటేశ్వర్లు,ఇల్లంగి సుందర్రావు,పత్తిపాటి మోహన్,మిరియాల కిరణ్ కుమార్,పత్తిపాటి దేవదానం,నాగులు,కోట కుమార్ బాబు,మోదుగు గోవర్ధన్,వేల్పుల సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రులు, ఎంపీలు ఇల్లందు రైల్వేను పునరుద్ధరించాలి





### సిపిఎం నేత అబ్దుల్ నబీ

**ఇల్లందుటౌన్, సూర్య(మేజర్‌న్యూస్)–** తెలంగాణలోని కేంద్రమంత్రులు, కిషన్‌రెడ్డి, బండి సంజయ్, బీజేపీ ఎం పిలు,మహబూబాబాద్ ఎం పి బలరాం నాయక్ లు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం ఇల్లందు రైలును పునరుద్ధరించాలని జిల్లా సిపిఎం నేత అబ్దుల్ నబి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు సిపిఎం ఆధ్వర్యంలో ఇల్లందు రైల్వే స్టేషన్లోను రైల్వే ట్రాక్ మధ్యలో అనేక ధర్నాలు పోరాటాలు చేసామన్నారు. పాలకులు ప్రతి ఎన్నికలలో ఇల్లందు రైల్వేను పునరుద్ధరిస్తామని మాట ఇచ్చి పబ్బం గడుపుకుంటున్నారే తప్ప రైల్వే పునరుద్ధరించడం లేదని ఆయన వాపోయారు. సింగరేణి పుట్టినిల్లు 140 సంవత్సరాల చరిత్ర కలిగిన ఇల్లెందు, నైజాం నవాబు కాలం నుండి రైల్వే స్టేషన్ ప్రయాణ సౌకర్యాలు కలిగి కళకళ లాడిన ఇల్లందు సింగరేణి రైలు కూతతో ఇల్లందు పట్టణ ప్రజలు మేలుకునేవారని అన్నారు. దేశవ్యాప్తంగా రైలు మార్గం ద్వారా సింగరేణికి సిరులు కురిపిస్తున్న, బొగ్గుని రవాణా చేస్తూ వెలుగులు నింపుతున్న ఇల్లందు గత పాలకుల నిర్లక్ష్యంతో చీకట్లో మగ్గుతుందన్నారు. ఇల్లందు తర్వాత మంజూరైన రైల్వే మార్గాలు స్టేషన్లు దినదిన అభివృద్ధి చెందుతు కళకళలాడుతుంటే ఇల్లందు తిరోగమనంతో వెలవెలబోతుందన్నారు. ఇల్లెందు రైలు మార్గం బొగ్గు రవాణా కోసమేనా? మా ప్రాంత ప్రజలు భారత దేశ వాసులు కాదా అని సీపీఎం నేత అబ్దుల్ నబి ప్రశ్నిస్తున్నారు. సీపీఎం తో పాటు ఇల్లందు అఖిలపక్ష పార్టీలన్నీ కలిసి ఇల్లందు రైలు పునరుద్ధరణ జరిగేంతవరకు పోరాటం నిర్వహించాలన్నారు. ఇల్లందు ప్రాంత ఖనిజ సంపద అంతరించి, ఫారెస్ట్ ట్రైనింగ్ స్కూలు పోయి,బయ్యారానికి ఉక్కు పరిశ్రమ రాక,అతిపెద్ద గిరిజన నియోజక వర్గ కేంద్రం తన పూర్వ వైభవాన్ని కోల్పోయి ప్రజల ప్రయాణ సౌకర్యార్థం, ప్యాసింజర్ రైలు తిరిగి పునరుద్ధరించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం రైల్వే స్టేషన్ ల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నదని,ఈ సమయంలో ఇల్లందులో అభివృద్ధి పథం లో నడిపిస్తా మని ప్రగల్భాలు పలికిన,పలుకుతున్న కేంద్ర రాష్ట్ర పాలకులు ఇల్లందు రైలు పునరుద్ధరణ కు నిధులు తెచ్చి చూపాలని సీపీఎం పార్టీ డిమాండ్ చస్తుందని పేర్కొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యాటక కేంద్రాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

### సింగభూపాలెం చెరువును పర్యాటక కేంద్రంగా రూపుదిద్దాలి

### కేంద్ర పర్యాటకశాఖ మంత్రికి విజ్ఞప్తి చేసిన తాండ్ర వినోద్ రావు



**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్)–** ఖమ్మం జిల్లా ఖమ్మం నగరం నడిబొడ్డున ఉన్నటువంటి స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కొరకు, మధిర అసెంబ్లీ పరిధిలోని ఎర్రుపాలెం మండలంలో, జమలాపురం గ్రామంలో, ఉన్నటువంటి సుప్రసిద్ధ స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కొరకు, అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ గ్రామపంచాయతీ లో, ఉన్నటువంటి సింగభూపాలెం చెరువుల అభివృద్ధి కొరకు కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్ర సింగ్ శేకావత్ ని బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు ఆదివారం కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగినది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 2500 ఎకరాల వ్యవసాయ భూమికి నీటి వసతిని కల్పిస్తూ 1248 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సింగభూపాలెం చెరువును ఇటీవల సందర్శించానని దాని చుట్టూ పచ్చదనం మరియు సుందరమైన ప్రకృతి దృశ్యాలు ఎంతో ఆహ్లాదంగా ఉన్నాయని ఈ చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసినట్లయితే ఆ చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగులకు ఉపాధి హామీ కల్పించినట్లు అవుతుందని, ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చునని, అలాగే ఖమ్మం జిల్లా, ఎరుపాలెం మండలంలోని, జమలాపురం గ్రామంలో, స్వయంభుగా వెలసినటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ప్రజలు చిన్న తిరుపతిగా పిలుస్తారని, ఈ పురాతన దేవాలయం అద్భుతమైన నిర్మాణ శైలి కలిగి ఉండి గొప్ప చరిత్ర కలిగినదని, ఈ ఆలయాన్ని విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలు పునరుద్ధరించారని దీని ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా అభివృద్ధికి తోడ్పడాలని, కృష్ణా నదికి ఉపనది అయిన మున్నేరు నదికి సమీపంలో, స్తంభం నుండి స్తంభాద్రిగా కాలక్రమమైన ఖమ్మం నగరంగా పిలువబడుతూ గొప్ప వాస్తు శిల్పం, గొప్ప చరిత్ర కలిగి హిరణ్య కశ్యపుని సంవరించడానికి స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామిగా ఉద్భవించాడని ఇక్కడి ప్రజల విశ్వాసమని ఈ మూడు ప్రాంతాలకు అక్కడ త్రాగునీటి సౌకర్యం, సందర్శకులకు పరిశుభ్రమైన విశ్రాంతి గదులు ఏర్పాటు చేయడం వలన, ట్రావెల్ ట్రేడ్ అసోసియేషన్ లను ఉపయోగించుకోవడం, ద్వారా ఆ చుట్టూ ఉన్నటువంటి ప్రజల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చు అని అదేవిధంగా నిరుద్యోగులకు అపారమైన ఉద్యోగ అవకాశాలను సృష్టించవచ్చునని వారికి వివరిస్తూ మెమొరాండం ఇవ్వడం జరిగినది. దానికి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రషింగ్ శేఖావత్ సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాల గురించి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడుతానని చెప్పడం జరిగినది.

## ఈనెల 26న జరిగే మాదిగ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

### మాదిగ జేఏసీ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గద్దల నాగేశ్వరరావు.



**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్ )–** ఎస్సీ వర్గీకరణ కోసం ఏకసభ్య న్యాయ కమిషన్ ఏర్పాటును స్వాగతిస్తున్నామని మాదిగల 30 ఏళ్ల కల నెరవేరే సమయం వచ్చిందని అందుకు రాష్ట్ర ప్రభుత్వానికి మాదిగలు అండగా నిలబడాలని మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దల నాగేశ్వరరావు ఒక ప్రకటనలో అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం కార్యచరణ తీసుకుంటున్న సందర్భంలో ఎస్సీ వర్గీకరణ పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేశారని ఆరోపిస్తూ మందకృష్ణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యచరణ తీసుకోవడం బాధాకరమని అన్నారు. చంద్రబాబు నాయుడు కి మోడీకి స్నేహితుడుగా మెలిగే మందకృష్ణ ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ వర్గీకరణపై ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. నాయకులు వ్యక్తిగత లాభాల కోసం జాతి ప్రయోజనాలను పణంగా పెట్టకూడదని హితవు పలికారు. డాక్టర్ పిడిమర్తి రవి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ సమ్మేళనాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఈనెల 26 న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి మాదిగ సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి డా.పిడమర్తి రవి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. మాదిగ జాతి బిడ్డలు అత్యదికంగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 21 అక్టోబర్ 2024

# పోరాటలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం...నున్నా

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాలే మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు ఉద్ఘాటించారు. కొనిజర్ల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు మోత్కూరు వెంకటేశ్వరరావు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం ఆదివారం ఏర్పాటుచేశారు.ముఖ్యఅతిథిగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్న హాజరై మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చారని వాటిని కచ్చితంగా అమలు చేయాలని అన్నారు.రెండు లక్షల రుణమాఫీ నేటికీ పూర్తి చేయలేదని రెండులక్షల పై బడి వున్న మొత్తాన్ని కొంతమంది రైతులు చెల్లించినకాని రుణమాఫీ చేయక పోవటపట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం రైతులను నిరుద్యోగులను ఆదుకోవడంలో విఫలమైందని, మతోన్మాదం పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది ఎద్దేవా చేశారు. పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని,వర్షం వల్ల చేతికొచ్చిన పెసర పంటను కోపివ్వకుండా బూజరాలు కావడంతో ఆపంటను వ్యవసాయాధికారులు అంచనా రిపోర్ట్ ప్రభుత్వానికి పంపిన ఇంత వరకు నష్టపరిహారం ఇవ్వలేదని అన్నారు.ప్రభుత్వం మొద్దు నిదర వీడలన్న,ప్రజా సమస్యలు పరిష్కారం కావాలన్న పోరాటాల మార్గమని ఇది



కమ్యూనిస్టు వల్లే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య వీరభద్రం.బొంతు రాంబాబు,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని.రమేష్ ,పార్టీ జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ,పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య ,పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్ల కుటుంబరావు.పార్టీ మండల కమిటీ సభ్యులు బోయినపల్లి శ్రీనివాసరావు.దొడ్డపునేని కృష్ణార్జునరావు. చింతపల్లి ప్రసాదు, పుల్లూరు.వెంకటేశ్వర్లు, అన్నారపు వెంకటేశ్వర్లు తాళ్లపల్లి విజయ జోనబోయిన అంజయ్య. తేజవత్ సీతారాములు.హరిచందు తదితరులు పాల్గొన్నారు.

# నూతన దంపతులకు మాజీ ఎంపీ నామ ఆశీర్వాదం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

అక్టోబర్ 20, సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకటవీరయ్య, మహాలక్ష్మీల కుమారుడు భార్గవ్ పెళ్లి చిద్విత సాయితో ఇటీవల జరిగిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సండ్ర ఆదివారం ఖమ్మం కార్పొరేషన్ లోని బోనకల్ రోడ్ నందు ఉన్న శ్రీ లక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కు బి.ఆర్.ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు హాజరై నూతన దంపతులకు పూల బోకే ఇచ్చి అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఖమ్మం నగరానికి చెందిన చీకటి వెంకట అప్పారావు గిరిజ దంపతుల కుమార్తె దీక్షిత చౌదరి, కాకర్ల సాయి యశ్వంత్ ల వివాహం ఇటీవల జరుగగా ఆదివారం నాడు ఖమ్మం లో వారి నివాసానికి మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వర రావు, తాటి వెంకటేశ్వర్లు, బి.ఆర్.ఎస్ నాయకులు కనకమేడల సత్యనా



రాయణ, దిశ కమిటీ మాజీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ, వైరా బి.ఆర్.ఎస్ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, నాయకులు మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, తన్నీరు రవి, జవ్వాజి రవి, తాళ్లూరి శ్రీనివాస్ చౌదరి, కొడగంటి ఆంజనేయులు, ఎదునూరి శ్రీను, గొల్లమండల విజయ్, షేక సైదా, నామ సేవ సమితి సభ్యులు పాల్వంచ రాజేష్, సరిపూడి గోపి, రేగళ్ల కృష్ణప్రసాద్, సింగవరపు నరేష్, కంచర్ల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# కాలువలో దూకి మహిళ ఆత్మహత్యాయత్నం...!



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని కోరట్లగూడెం గ్రామానికి చెందిన బచ్చులకూరి ప్రియాంక (35) అనే వివాహిత మండల కేంద్రంలో ఓ హెూటల్ లో పని చేస్తుంది.బార్యభర్తల మధ్య వివాదాలు రావటంతో భర్తకు దూరంగా ఉంటుంది.ప్రస్తుతం కోదాడ లో చిన్నారుల తో నివాసం ఉంటుంది.రోజు హెూటల్లో పని చేసేందుకు నేలకొండపల్లి వస్తుంది. ఆదివారం నందిగామ బ్రాంచి కెనాల్ వద్ద నున్న బ్రిడ్జి పై నుంచి దూకే ప్రయత్నం చేస్తుండుగా.. స్థానికులు గమనించి కేకలు వేస్తున్నప్పటికీ వినిపించుకోకుండా కాలువలోకి దూకేసింది. స్థానికులు గమనించి ఇరువురు యువకులు కాలువలోకి దూకి బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నించారు.కానీ నీటి ఉదృతి ఎక్కువగా ఉండటంతో సాధ్యం కాలేదు.దీంతో గ్రామస్తులు తాడు సహాయంతో బయటకు తీశారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల జన్మదిన వేడుక

## -కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించిన అభిమానులు కార్యకర్తలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

వెన్నుపూసల జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించిన పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల మాట్లాడుతూ... జన్మదిన వేడుక పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేయడం చాలా సంతోషమని అన్నారు. పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కార్యకర్తలను అభినందించారు.జన్మదిన వేడుక ఏర్పాటు చేసిన కార్యకర్తను బట్టి సంతోషించారు.ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కార్యకర్తలు అభిమానులు నాయకులు కోరుకున్నారు.

# పకడ్బందీగా ఆవాస్ యోజన అర్బన్ ఇండ్ల ఆడిటింగ్....

## -హౌసింగ్ ఈఈ శ్రీనివాస రావు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలో పేదల కోసం నిర్మించిన ఇండ్ల ఆడిటింగ్ ప్రక్రియ పకడ్బందీగా జరుగుతుందని హౌసింగ్ ఈఈ శ్రీనివాస రావు తెలిపారు. ఆదివారం హౌసింగ్ ఈఈ శ్రీనివాస రావు ఖమ్మం నగరంలోని వైయస్సార్ నగర్ కాలనీ, మల్లెమడుగు లలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం భాగస్వామ్యంతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఆడిటింగ్ ప్రక్రియను కేంద్ర బృందాలతో కలిసి నిర్వహించారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ క్రింద లబ్ధిదారులుగా ఎంపిక చేసి ఇండ్లు అందించిన వారి వివరాలను సేకరించి ఇంటింటికి తిరుగుతూ సమస్యలు ఏమైనా ఉన్నాయా, మౌళిక వసతులు కల్పన, ఇంటిలో ఉన్న లబ్ధిదారుల వివరాలు పోర్టల్ లోని వివరాలతో సరి చూస్తూ కేంద్ర బృందం ఆడిట్ నిర్వహించింది. వైయస్సార్ నగర్ లో నిర్మించిన 204 ఇండ్లు, మల్లెమడుగులో నిర్మించిన 106 ఇండ్లకు ఆడిటింగ్ ప్రక్రియ జరిగిందని తెలిపారు. ఆడిటింగ్ అనంతరం కేంద్ర బృందం లబ్ధిదారులతో ముఖాముఖి మాట్లాడారు, కాలనీలో కల్పించిన సౌకర్యాలు వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఆడిటింగ్ బృందాలలో ఎస్.టి.ఎం. సాయి జ్ఞానేందర్, ఎస్.ఆర్.పి. చెన్న కేశవులు, ఏ.పి.సి. అంజగౌడ్, టిడబ్ల్యుఐడి డిఇ బి. రాజు, ఆర్ అండ్ బి ఏఇఇ కె. లక్ష్మీనారాయణ, హౌజింగ్ సివిల్టిసి సిరాజ్, సామాజిక తనిఖీ బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

## -ఐద్వా జిల్లా నాయకురాలు గుడిమెట్ల రజిత

**సూర్య (మేజర్ న్యూస్)**





కొత్తగూడెంలో జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా నాయకురాలు గుడమెట్ల రజిత కోరారు. ఆదివారం ఐద్వా వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య నగర్, హానుమాన్ బజార్, బ్రాహ్మణపల్లి, సోమవారం గ్రామంలో వాల్ పోస్టర్స్ వేస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ సనాతన ధర్మం పేరుతో మహిళలను వంటింటికి పరిమితం చేయాలనే బిజెపి కుట్రలకు వ్యతిరేకంగా ఐద్వా నిరంతరం పోరాడుతుందని అన్నారు. మహిళల హక్కుల పరిరక్షణ కోసం, మహిళలపై జరుగుతున్న దాడులు, హింసకు వ్యతిరేకంగా ఐద్వా చేస్తున్న పోరాటాలకు మహిళాలోకం మద్దతు పలకాలని, అక్టోబర్ 21, 22, 23 తేదీల్లో కొత్తగూడెంలో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని, నేడు జరిగే బహిరంగ సభకు మహిళలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కమిటీ సభ్యులు బత్తుల ప్రమీల, చావా కళావతి, బందేల అమృతమ్మ, తాటి క్రిష్ణకుమారి, నాయకులు గుడిమెట్ల వెంకటరమణ, బండారి కరుణ, కుదురుపాక నాగమణి, యలదండి సుక్కుబాయి, గుండ్ల కళ్యాణి, గౌలికర్ సుస్మిత, జోత్స్న, పోన్నం యశోద, రాణి, సారా, శైలజ, యలదండి జగన్మోహిని తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గ్రానైట్స్ ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం

## -గ్రానైట్స్ పరిశ్రమ రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది, -మంత్రి తుమ్మల








**ఖమ్మం,సూర్య బ్యూరో అక్టోబర్ 20:**
గ్రానైట్ పరిశ్రమ రక్షణకు ప్రభుత్వం కట్టుబడిఉందని, వారి పెండింగ్ సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడతాన నిరాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం గ్రానైట్స్‌ఫ్యాక్టరీ ఓనర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం ఆదివారంఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్లో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.గ్రానైట్ అసోసియేషన్ నేతలు తనను కలిసి, సమస్యలు వివరించారని, వాటి సత్వరపరిష్కారానికి హామి ఇచ్చారు. నూతన అధ్యక్షులు పాటిబండ్ల యుగంధర్ మాట్లాడుతూప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్న గ్రానైట్ పరిశ్రమను ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకోవాలని కోరారు. ఫ్యాక్టరీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి విన్నవించామని, వాటి పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్ సమస్యలుపరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన మంత్రి తుమ్మలను కోరారు. ఈ సందర్భంగానూతన కార్యవర్గం ప్రమాణస్వీ కారం చేసింది. అనంతరం మంత్రి తుమ్మలను, రాజ్యసభసభ్యులు వద్దిరాజు రవిచంద్రను, ఇతర పెద్దలను సన్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్నాయకులతో పాటు ఉప్పల వెంకటరమణ, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు,సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయలనాగేశ్వరరావు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కాలనీలు, విలీన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత .....

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**-ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి**
**-అర్హులైన ప్రతి కుటుంబానికి వరద సహాయం అందిస్తాం**
**-16వ డివిజన్‌లో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**




**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరంలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలు, విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తూ చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తు మ్మల నాగేశ్వర రావు అన్నారు.ఆదివారం 16వ డివిజన్



శ్రీరామ్ నగర్ రోడ్డు నంబర్ 13లో టి.యు. ఎఫ్.ఐ.డి.సి. నిధులు ఒక కోటి 95 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేసారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలు, విలీన ప్రాంత గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యత కల్పించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తున్నామని మంత్రి అన్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిలవడం కారణంగా కాలనీవాసులు దోమలు, చెత్తతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా యజమానులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని, సంబంధిత భూయజమానులు స్పందించని పక్షంలో నోటీసులు జారీ చేయాలని మంత్రి మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు.మనల్ని నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేసే దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు పని చేయాల్సి ఉంటుందని, వరదల కారణంగా ముంపు గురైన ఇండ్లకు ఇప్పటి వరకు కొంత మందికి పరిహారం అందలేదని దరఖాస్తులు వచ్చాయని, నిజంగా పేదలు ఉండి ముంపుకు గురై ఉంటే సర్వే నిర్వహించి పరిహార సహాయం అందజేస్తామని అన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఎగ్గొట్టిన రైతు బంధు సొమ్మును తాము మొన్న చెల్లించామని, అధికారంలో ఉన్నప్పుడు రైతుల సంక్షేమాన్ని విస్మరించి నేడు మొసలి కన్నీరు కారుస్తూ వాళ్ళు ధర్నా చేయడం హాస్యాస్పదమని అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను భ్రష్టు పట్టిం చారని, రుణ మాఫీ ఎక్కడా గతంలో చేయలేదని, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రైతులకు రుణమాఫీ చేస్తు న్నామని అన్నారు. దీపావళి నుంచి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాది రైతులకు దాదాపు 50 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. గతంలో ప్రభుత్వాలు రైతులను పట్టించుకోలేదని, రైతు సంక్షేమం కోసం ఒక రూపాయి ఎక్కడా ఖర్చు చేయలేదని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, పేదలు సంతోషంగా ఇందిరమ్మ ఇండ్లలో ఉండేలా చూస్తామని, కాలనీలలో నూతనంగా చేపట్టే సిసి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనులు పక్కాగా నిర్మించాలని, మనం కోట్ల రూపాయల ఖర్చు పెట్టి చేసే పనులు ప్రజలకు శాశ్వతంగా, సౌకర్యవంతంగా ఉండాలని మంత్రి అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, ఆదివారం శంకుస్థాపన చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను రెండు కోట్ల నిధులతో చేపడుతున్నామని, దీనికి వర్క్ ఆర్డర్ అందించామని, రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని అన్నారు. 16వ డివిజన్ లో దాదాపు 1500 కుటుంబాలకు వరద పరిహారం అందించామని, పెండింగ్ లో ఉన్న మిగిలిన కుటుంబాలకు వారం రోజులలో అందిస్తామని, జాబితాలో పేర్లు లేని కుటుంబాల కోసం సర్వే నిర్వహిస్తున్నా మని, వరదల కారణంగా నష్టపోయిన ప్రతి కుటుంబానికి సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఆర్డీఓ జి. గణేష్, 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వేంకటేశ్వర్లు, నగర పాలక సంస్థ కార్పొరేటర్ లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కుల కోసం పోరాడిన మహా మేధావి ప్రొఫెసర్ సాయిబాబా

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ :**



ఆయన మరణం పౌర హక్కుల ఉద్యమానికి తీరని లోటుసాయిబాబా మృతికి ఎవరు బాధ్యులు? సామాజిక కార్యకర్త, ప్రశ్నించే గొంతుక, ప్రముఖ కవి, రచయిత ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్, పౌర హక్కుల సంఘం నేత ప్రొఫెసర్ సాయిబాబా 90 శాతం అంగవైకల్యంతో విద్యార్థులు, ఆదివాసీలు, కార్మికులు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహా మేధావి అని సత్తుపల్లి డివిజన్ ప్రైవేట్ పాఠశాలల సంఘ అధ్యక్షులు పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో ఆదివారం సాయిబాబా సంస్మరణ సభ జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్నవివిధ వర్గాల ప్రముఖులు సాయిబాబా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. కానీ జైలులో ఆయనతో ఎవరినీ కలవనీయకుండా ఒక చీకటి గదిలో బంధించారు. అనారోగ్యానికి గురైనా, ఆయనకు వైద్యం కూడా అందించకుండా అమానవీయమైన చర్యలకు కేంద్రం పూనుకుంది. జైల్లో ఎంత దారుణమైన జీవితాన్ని అనుభవించానో సాయిబాబా కన్నీరు మున్నీరు అవుతూ మీడియాతో చెప్పారు. జైల్లో ఉన్నప్పుడు వచ్చిన అనారోగ్యమే ఇప్పటి ఆయన మరణానికి కారణమైంది. ఇలా గతంలో గిరిజనులకు సేవ చేస్తున్న ఆదివాసి హక్కులనేత స్టాన్ స్వామికి జైలులో అనారోగ్యం వస్తే వైద్యం అందించలేదు. ఆయన జైలులోనే చనిపోయారు. సాయిబాబా జైలు నుంచి విడుదలైన ఆరు నెలల తరువాత మరణించారు.సర్కారు నియంతృత్వానికి మేధావులు బలి అయ్యారు. సాయిబాబా కేసు దేశంలోనే సంచలనమైంది. దేశంలో పౌర హక్కులు, న్యాయ ప్రక్రియకు సంబంధించిన అనేక అంశాలను లేవనెత్తింది.ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘ బాధ్యులు ఆర్ వి కుమార్, ఎల్ ఎస్ రెడ్డి, గడ్డం శ్రీనివాసరావు, నజీరుద్దీన్, దుర్గారావు, జీవి రావు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 22న దిశ సమావేశం నిర్వహణ....

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



అక్టోబర్ 22, మంగళవారం రోజున కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అక్టోబర్ 22న మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మంది రంలో దిశ కమిటీ చైర్మన్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామస హాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించు దిశ సమావేశానికి గౌరవ సభ్యులు, ఆహ్వానితులు, జిల్లా అధికారులు అందరూ హాజరు కావాల్సిందిగా కోరారు. సమావేశానికి జెడ్పీ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, జెడ్పీ సి.ఈ.ఓ., డి.ఆర్.డి.ఓ., ఎల్.డి.ఎం., పోస్టల్ అధికారులు, జిల్లాలో నిర్దేశిత కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్న అందరు అధికారులు, జిల్లా నోడల్ అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :-**



సుతారి పనికి వెళ్లి ద్విచక్ర వాహనంపై వస్తుండగా బైక్ అదుపుతప్పి వాగులో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. మండల పరిధిలోని వనంవారి కృష్ణాపురం గ్రామానికి చెందిన బుడిగే బాబు (38), ఖమ్మం సుతారి పనికి ఖమ్మం వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా వనం వారి కిష్టాపురం శివారులో ఫంక్షన్ హాల్ సమీపంలో దూకుడుబంధాలవాగు మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి చప్టాను డీకొట్టి వాగులో పడపోయాడు తలకు బలమైన గాయాలు కావడంతో బాబు అక్కడికక్కడే మృతి చెందినాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రధాన ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మురళీ తెలిపారు.

# పగబట్టిన ప్రకృతి.. పిడుగుపాటుకు మహిళా రైతుమృతి



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
ఆ గిరిజన మహిళపై ప్రకృతి పగబట్టింది. రెక్కాడితే గానీ డొక్కాడని నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ పిడుగుపాటుకు గురై ప్రాణాలు కోల్పో యింది.బచ్చోడు తండాలో కురిసిన అకాల వర్షానికి పిడుగుపడటంతో ముగ్గు రు మహిళా కూలీలు అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటన శనివారం సాయంత్రం తిరుమలాయపాలెం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం... మండలంలోని బచ్చోడు తండాకు చెందిన భూక్య శారద కూతురు దేవితోపాటు, ధరావత్ జీజా, మరో వ్యక్తి సరోజా మిరపతోటలో కలుపు తీస్తుండగా వర్షం రావడంతో చెట్టుకిందకు వెళ్లారు. ఈ క్రమంలో పెద్దగా ఉరిమి సమీపాన ఉన్న చెట్టుపై పిడుగు పడింది. దీంతో ముగ్గురు మహిళలు అస్వస్థకు గురి కాగా చికిత్స కోసం వారిని వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఖవ ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దేవి, జీజా ఆరోగ్యం నిలకడగా ఉన్నప్పటికీ శారద పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ప్రభుత్వ ఆస్పత్రి నుండి ప్రవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆక్సిజన్ లెవల్స్ తక్కువగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో తుది శ్వాస విడిచింది. శారదా భర్త శంకర్, ఇద్దరూ కూతుర్లు ఉన్నారు. భర్త శంకర్ మేరకు కేసు నమోదు చేసిన స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ దర్యాప్తు చేస్తున్నారు.పిడుగుపాటుకు మృతి చెందిన రైతు కుటుంబాలను ఆదుకోవాలి స్థానికులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాదంలో సుతారి కార్మికుడు మృతి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ముదిగొండ మండలం వనం వారి కిష్టాపురం గ్రామం వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం లో గ్రామానికి చెందిన సుతారి కార్మికుడు బుడిగే బాబు అక్కడికక్కడే మృతి చెందాడు.పని ముగించుకొని మోటారు సైకిల్ పై ఇంటికి వెళుతుండగా స్వగ్రామం సమీపంలోని మూలమలుపు వద్ద ప్రమాదవశాత్తు బైక్ అదువు తప్పి చప్టను ఢీకొని పక్కనే ఉన్న వాగులో పడిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. భార్య మాధవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సినీ నటుడు సోనో సూద్ సేవలు అభినందనీయం



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 20 :**
సినీ నటుడు మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన కంచిపోగు కృష్ణ బిందు ప్రియ ల దంపతుల మూడు సంవత్సరాల చిన్నారికి గుండె సమస్యతో గత కొంతకాలంగా బాధపడుతుంది రూ 6 లక్షలకు పైగా ఖర్చు అవుతుందని అక్కడ వైద్యులు చిన్నారి తల్లిదండ్రులకు తెలిపారు వారిది పూర్తిగా నిరుపేద కుటుంబం కావడంతో తల్లిదండ్రులు ఏంచేయాలో దిక్కు తోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు అందులో భాగంగా తిరువూరు జ్ఞాన వేదిక వారు సోనోసూద్ దృష్టికి ఇట్టి చిన్నారి విషయాన్ని తీసుకువెళ్లారు వెనువెంటనే సోనోసో ద్ ముంబైలో శనివారం చిన్నారికి ఆపరేషన్ చేయించారు ప్రస్తుతం చిన్నారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అక్కడ చికిత్స చేసిన వైద్యులు తెలిపారు చిన్నారి తల్లిదండ్రులు సోనోసోద్ కుప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# వీడిన మిస్టరీ

**- కటకటాల పాలు చేస్తున్న అక్రమ సంబంధం**
**- ప్రాణం తీసేందుకు వెనుకాడని వ్యామోహం**





**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 20 :**
కల్లూరు పరిసర ప్రాంతంలో ఇటీవల జరిగిన ఓ మహిళ హత్య కేసును పోలీసులు సేదించడంతో ఎట్ట కేలకు మిస్టరీ వీడింది ఈ సంఘటనకు సంబంధించి ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కల్లూరు ఏసిపి రఘు తెలిపిన సమాచారం ప్రకారం

**: వివరాలు ఇలా ఉన్నాయి :**

కల్లూరు పరిసర ప్రాంతంలో గల పుల్లప్పకుంట చెరువులో ఓ మహిళ మృతదేహం శవమై అస్తిపంజరంతో తేలి ఆడగా పోలీసులు వెలుగు తీసి ఆత్మహత్యగా కేసు నమోదు చేసిన విషయం పాఠకులకు విదితమే అందులో భాగంగా ఈ సంఘటన పై పోలీసులు దర్యాప్తు చేసిన సమాచారం ప్రకారం మండల పరిధి లక్ష్మీపురం (రాళ్ల బంజరు) గ్రామానికి చెందిన భూక్యా ప్రసాదు కు పాయపూరు గ్రామానికి చెందిన కళ్యాణితో గత 20 సంవత్సరాల క్రితం వివాహము అయింది అయితే పది సంవత్సరాల క్రితం ఆమెను వదిలివేసి ఒంటరిగా జీవిస్తున్నాడు ప్రసాద్ విద్యుత్ పని నిమిత్తం సుమారు నాలుగు సంవత్సరాల క్రితం ప్రసాద్ కొత్తగూడెం వెళ్ళగా అక్కడ నరసమ్మ తో అతనికి పరిచయం ఏర్పడడంతో తన ఇంటికి తీసుకొచ్చి ఆమెను వివాహం చేసుకున్నాడని ఏసిపి రఘు వివరించారు ఇదే క్రమంలో తిరిగి విద్యుత్ పని నిమిత్తం ఏడాది క్రితం ప్రసాద్ నెల్లూరు వెళ్లగా అక్కడ చెల్లాయపాలెం గ్రామానికి చెందిన మరో మహిళ మల్లేశ్వరి ని వివాహం చేసుకున్నాడు ఈ విషయం తెలుసుకున్న మృతురాలు నరసమ్మ ప్రసాద్తో తరచూ గొడవ పడుతూ మల్లేశ్వరి ని వదిలేయమని లేకుంటే గ్రామంలోని పెద్దలకు చెప్పి పరువు తీస్తానని బెదిరించింది అదే విధంగా కల్లూరు పోలీస్స్టేషన్లో వారిపై నరసమ్మ ఫిర్యాదు కూడా చేసిందని ఏసీపీ రఘు మీడియా సమావేశంలో వెల్లడించారు దీంతో ప్రియురాలైన మల్లేశ్వరి ప్రేమైన ప్రసాదు లు భయపడి మేమే ఇద్దరం కలసి నరసమ్మ ను ఉండవద్దనే ఉద్దేశంతో వారు ఇరువురు ఆమెను చంపాలని నిర్ణయించుకుని నరసమ్మను హత్యకు పథకం వేశారని ఏసీ పీ వెల్లడించారు ఈ హత్యలో భాగంగా గత నెల 29వ తేదీన ప్రసాద్ మల్లేశ్వరిలు కల్లూరుకు వచ్చి నరసమ్మ ను చంపేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేసినారు కల్లూరు టు లక్ష్మీపురం (రాళ్ల బంజరు) వెళ్లే రహదారి వైపున గల ఓ మామిడి తోటలో ముందుగానే మల్లేశ్వరి నక్కి ఉంది అనంతరం ప్రసాద్ నరసమ్మను చరవాణి ద్వారా కల్లూరు కు రమ్మని చెప్పి ఇక మీదట మనం మంచిగా కలిసి ఉదామని నరసమ్మ తో నమ్మ బలికి ప్రసాద్ చెప్పిన మాయ మాటలతో అక్కడ వున్న మామిడితోట లోకి తీసుకువెళ్ళి ఖనత పై బలంగా కొట్టడంతో అక్కడకక్కడే కింద పడిపోయిన నరసమ్మను మల్లీశ్వరి చీరతో నరసమ్మకు కు మెడకు చీర వేసి గట్టిగా లాగి ఇద్దరు కలిసి గుంజి చంపారని ఏసిపి తెలిపారు ఆ తర్వాత మృతదేహాన్ని మామిడి తోట పక్కన గల పుల్లప్పకుంట చెరువులో పడేశారని ఈ క్రమంలో ఈ నెల 15 వ తేదీన పుల్లపుకుంట చెరువులో గుర్తు తెలియని మహిళ మృత దేహాన్ని గుర్తించి కేసు నమోదు చేసి లక్ష్మీపురం గ్రామంలో దర్యాప్తు చేయగా ప్రసాద్తో సహజీవనం చేస్తున్న నరసింహ కనిపించడం లేదని వెలుగులోకి వచ్చిందని తెలిపారు దీంతో భూక్యా ప్రసాద్ ఇంటికీ పోలీసులు వెళ్ళగా అతను కనిపించలేదు ఈ కేసు విషయమై ప్రసాద్ పోలీస్ స్టేషన్కు రమ్మని పోలీసులు తెలిపినా కూడా రాలేదన్నారు ఇలా పలుమార్లు పోలీసులు ఇంటికి వెళ్ళగా బయటపడ్డ ప్రసాద్ మల్లీశ్వరిలు ఎట్టకేలకు పోలీస్ స్టేషన్కు వచ్చి వారే స్వయంగా లొంగిపోయారు దీంతో వారిని అరెస్టు చేసి సత్తుపల్లి కోర్టుకు రిమాండ్కు పంపినట్లు ఏసిపి రఘు మీడియాతో అన్నారు.

# పిలిస్తే పలుకుతాం....!

**- 24 గంటలూ అందుబాటులోనే ఉంటాం...**
**- ఖమ్మం, పాలేరు రెండూ కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయ్**
**- బాధితులు ఏ క్షణమైనా తలుపుతటొచ్చు**
**- పాలేరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పొంగులేటి బాధ్యత**
**- కేబీఆర్ నగర్ పర్యటనలో దయాకర్ రెడ్డి**











**ఖమ్మం రూరల్ :ఖమ్మం (సూర్య బ్యూరో):**
పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం 24గంటలూ తాము అందుబాటులోనే ఉంటామని... ఏ క్షణం వారు పిలిచినా పలుకుతామని... ఖమ్మం, పాలేరులోని రెండు క్యాంపు కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని... బాధితులు ఏ క్షణమైనా తలుపుతటొచ్చని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మరోమారు స్పష్టం చేశారు. పలు రకాల సమస్యలతో బాధపడుతూ నిత్యం ఎంతోమంది బాధితులు పొంగులేటి కార్యాలయ తలుపుతడుతున్నారని... వెంటనే న్యాయపరమైన సమస్య లన్నింటికీ తక్షణమే పరిష్కారం చూపించి పంపిస్తున్నామని దయాకర్ రెడ్డి తెలిపారు. వరదలు వచ్చినప్పుడు ఇబ్బందులకు గురైన ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామపంచాయతీ పరిధిలోని కేబీఆర్ నగర్ రెండు, మూడు కాలనీల్లో దయాకర్ రెడ్డి ఆదివారం పర్యటిం చారు. ప్రస్తుతం వారి స్థితిగతులను పరిశీలించారు. కాలనీలో వేయా ల్సిన రోడ్లు, డ్రైనేజీ తదితర వివరాలను స్థానిక నేతలను అడిగి తెలు సుకున్నారు. త్వరలోనే వాటిని మంత్రి పొంగులేటి చొరవతో నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పాలేరు మంత్రి పొంగులేటి సొంతిల్లని కంటికి రెప్పలా కాపాడుకు ంటారని హామీ ఇచ్చారు. నియోజకవర్గం మొత్తాన్ని అభివృద్ధి, సంక్షేమ పథంలో కొత్త పుంతలు తొక్కించాలనే ధ్యేయంతో మంత్రి పొంగులేటి ముందుకు సాగుతున్నారని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతీ కాలనీకి రోడ్డు, డ్రైనేజీ ఏర్పాటు చేయిస్తారని తెలిపారు. ఇక్కడి ప్రజల సంక్షేమ బాధ్యత ఆయనదేనని ఎవరూ కూడా అధైర్యపడ్సాన అవసరం లేదని పేర్కొన్నారు. అనంతరం డీఎస్సీ ద్వారా ఉద్యోగం పొందిన ఓ ఉపాధ్యాయురాని సన్మానించారు. పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకలు, ఇతర శుభకార్యాక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరావత్ రామ్మూర్తి నాయక్, అజ్మీరా అశోక్ నాయక్, బాణోతు కిషోర్ నాయక్, బాణోతు దివ్య, బాణోతు హరి, ధరావత్ నారాయణ, బాణోతు సాయి, గుగులోత్ శ్యామ్ తదితరులు ఉన్నారు.

# కలల కొలువు సాధించిన వేళ...

**- ప్రభుత్వ టీచరుగాఎంపికయిన  దోసపాటి శ్రీను...**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

చదివిన చదువుకు సార్ధకత ఉండాలన్నా, కన్నవారు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టా లన్నా, ప్రభుత్వ కొలువు సాధించే వరకు విశ్రమించేదే లేదని పట్టుబట్టాడు ఈ యువకుడు. ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే లక్ష్యంగా రాజధానికి పయనమై, అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నాడు. ప్రభుత్వ కొలువులు సాధించి ఔ?రా అనిపించాడు. ఈ నాయకన్ గూడెం యువకుడి ఉద్యోగ  సాధన విజయగాథ తెలుసుకుందాం. ఖమ్మం జిల్లాపేద కుటుంబంలో వికసించిన కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన దోసపాటి బిక్షం ఐదవ కుమారుడు దోసపాటి శ్రీను  2023 - 2024,  డీఎస్సీ ఫలితాలలో ఎస్ జి టి గా ప్రభుత్వ  ఉద్యోగం సాధించారు.  సాధారణ మధ్యతరగతి వ్యవసాయ కూలీ కుటుంబంలో పుట్టిన దోసపాటి శ్రీను చిన్నప్పటికీ నుంచీ సరస్వతీ పుత్రుడే. పాఠశాల విద్య మొదలైనప్పటి నుంచే చదువుల్లో దోసపాటి శ్రీను టాపర్. **సర్కారీ కొలువులపైనే గురి** :చిన్నప్పటి నుంచీ ప్రభుత్వ కొలువు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న దోసపాటి శ్రీను  బీటెక్ తర్వాత కొంతకాలం  హైదరాబాదులో ప్రైవేట్ కంపెనీలో సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేశాడు.  కానీ అతనికి చిన్న నాటి



నుండి  టీచరుగా పనిచేయాలని కోరిక ఉండేది. ఆ కోరికతోనే ప్రైవేటు స్కూళ్లలో పనిచేశారు. తాను పెట్టుకున్న లక్ష్యంపై చిన్నప్పటి నుంచే ప్రత్యేక దృష్టి పెట్టిన ఈ యువకుడు, అందుకు అను గుణంగానే ఎక్కడా ఏమరపాటుకు తావులేక ుండా అనుకున్న లక్ష్యం వైపు చదువుల పయనం సాగించాడు. మొక్కవోని దీక్షతో సాధన పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న సమయంలో అనేక ఒడిదుడుకులు, సమస్యలు వచ్చినప్పటికీ మొక్కవోని దీక్షతో ముందుకు సాగాడు.

ప్రభుత్వ ఉద్యోగ వేటలో నిమగ్నమైన దోసపాటి శ్రీను, ఉద్యోగం సాధించిన తర్వాత సొంతూరుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాడు.ఒకసారి లక్ష్యం నిర్దేశించుకుంటే వెనకడుకు వేయకుండా సాధించే వరకు పట్టుదలతో ముందు ుకెళ్లాలన్నదే తన ఉద్దేశమని దోసపాటి శ్రీను చెబుతున్నాడు. తనపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడం గర్వంగా ఉందన్నారు. సరస్వతీ పుత్రుడిగా కుమారుడు సాధిస్తున్న విజయాలను చూసి తల్లిదండ్రులు మురిసిపోతున్నారు.

# విద్యుదాఘాతంతో రైతు మృతి

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



మండలంలోని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన కిన్నెర శ్రీను (38)  వ్యవసాయ కూలీ,మృతి మం డలంలోని నాయకన్ గూడెం సమీ పంలోని పొలంలో విద్యుత షాక్‌కు గురై రైతు మృతి చెందాడు.నాయకన్ గూడెం  గ్రామానికి చెందిన రైతు కిన్నెర శ్రీను(38)వ్యవసాయ బోరు క్రింద  వరి పొలం సాగు చేశాడు.రైతు ఆదివారం సాయంత్రం  4 :30 గంటల సమయంలో కౌలుకి తీసుకుని సాగు చేస్తున్న పంటకు నీళ్లు వదిలేందుకు పొలానికి వెళ్లాడు. అక్కడ మోటారు పనిచేయకపోవడంతో స్టార్టర్‌ను మరమ్మతులు చేస్తుండగా.. విద్యుత సరఫరా అయి షాక్ కొట్టింది. దీంతో అక్కడిక్కడే కుప్పకూలిపోయాడు. చుట్టు పక్కల రైతుల ు గమనించి వెంటనే  ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య, ఉన్నారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు  పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# మతం పేరుతో చిచ్చు పెడుతున్న బీజేపీ

**- నున్నా నాగేశ్వరరావు**




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

భారత దేశంలో మూడవ సారి  బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మతాల మధ్య చిచ్చు పెట్టి మతోన్మాదం పెరిగి దేశ అంతా అల్లకల్లోలం అవుతుంది అని సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆరోపించారు. రాపర్తి నగర్ వద్ద పార్టీ 58వ పార్టీ శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు ఆర్.ఎస్.ఎస్ సిద్ధాంతము ప్రకారము మతాలు మధ్య రాజకీయ చిచ్చు పెట్టి దేశంలో అశాంతి వుండే విధంగా ఆర్.ఎ స్.ఎస్ ప్రయత్నం చేస్తుంది అని ఆరోపించారు. బీజేపీ ఆర్.ఎస్.ఎస్ ఈ రెండు కవలు పిల్లలు అని, ఆర్.ఎస్.ఎస్ ఆదేశాలు మేరకు మైనార్టీలపై దాడులు చేస్తున్నారు అని ఆరోపించారు. బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మత ోన్మాదం విపరీతంగా పెరిగింది అని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏమి తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది అన్నారు. హిందువులు పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వే గాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారు అని విమర్శి ంచారు. ఒక పక్క నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకీ రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు.  ఈ సమావేశంలో ప్రముఖ లాయర్ గంగాధర్, పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, నాయకులు జె వెంకన్న బాబు, రవీంద్ర, బి ముత్తయ్య, డి వీరబాబు, బీబీ, నాగేశ్వరరావు, హుస్సేన్, షఫీ, కోయ రమేష్ పాల్గొన్నారు

# అప్పాయిగూడెం - రావోజీతండాకి బీటీ రోడ్ మంజూరు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్20)మండలం అప్పాయి గూడెం నుండి వయా సూర్య తండా మీదిగా రావోజీతండా వరకుగల లింక్ రోడ్‌ను బీటీ మార్చుటకు నిధులు మంజూరైనాయి. ఈ రహదారిని ఎక్కువ మంది వినియోగిస్తూ వర్షాకాలంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. తమ ఇబ్బందులను గ్రామస్తులు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ దృష్టికి తీసుకవెళ్లటంతో స్పందించిన ఎమ్మెల్యే సీఆర్‌ఆర్ నిధులు రూ. 2 కోట్లు మంజూరు చేశారు. ఈపనులను పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి(రోడ్స్) శాఖ చేపట్టనుంది. రోడ్డు మంజూరు చేయించిన ఎమ్మెల్యేను గ్రామస్తులు చందావత్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో శాలవతో సన్మానించారు. ఈకార్యక్రమంలో అంగోక్ రవి. జర్పుల ప్రసాద్, బాదావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమారాధన నభూతో నభవిష్యత్...

**-జె ఏ సి సెక్రటేరీ జనరల్... ఏలూరి...**

ఖమ్మం (సూర్య బ్యూరో):

నవంబర్ నెల 3వ తేదీన ఖమ్మం లో జరపతలపెట్టిన సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి జి ఇ జె ఏ సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కోరారు. ఆదివారం టి ఎన్ జి ఓస్ జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో  మాట్లాడారు.ఈ  సందర్భంగా  మాట్లాడుతూ  సకల ఉద్యోగుల సమ్మేళనం ప్రధాన్యత వివరించారు.  ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించే సామూహిక సకల ఉద్యోగుల సమ్మేళనంలో ప్రస్తుతం జరుగుతున్న కుల, మత వనబోజనాలకు అతీతంగా కుల, మత, ఉన్నత, కింద స్థాయి ఉద్యోగులనే తారతమ్యం లేకుండా ఐక్యంగా కలిసి మెలిసి జరుపుకుంటారని తెలిపారు. వనబోజనాల కార్యక్రమంతో పాటుగా రాష్ట్ర స్థాయిలో  పేరున్న కళాకారులతో  శాస్కృతిక  కార్యక్రమాలు,  వివిధ విభాగాల్లో పలురకాల క్రీడా పోటీలు మహిళలు, పురుషులకు విడివిడిగా నిర్వహిస్తున్నమన్నారు. ఇందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి జిల్లాల నుండి జె ఏ సి నాయకులు పాల్గొంటారని చెప్పారు. వివిధ జిల్లాలో పనిచేస్తున్నప్పటికీ పరిసర జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ నివాసాలని ఖమ్మం లో ఏర్పాటు చేసుకున్నందున కార్యక్రమానికి సుమారు 10 నుండి 15 వేల మంది హాజరావుతారని అంచనా వేస్తున్నట్టు వివరించారు. అలాగే జె ఏ సి లో భాగస్వామ్యం కలిగిన  రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఉన్న ఉద్యోగ సంఘాల నాయకులు, భాద్యులు ఈ కార్యక్రమానికి హాజరావుతున్నారని ఆఫీస్




సభార్డినేట్ నుండి గెజిటెడ్ ఉద్యోగాల్లో ఉన్న వారు వారి, వారి కుటుంబాలతో అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు.

**ఇంచార్జీల నియామకం...** దీన్ని విజయ వంతం చేసేందుకు అన్ని విభాగాలకు ఇంచార్జీలు నియమించిన్నట్టు చెప్పారు. అతిదుల స్వాగతం, పార్కింగ్, భోజనాలు, అతిధులకు వసతి, సంస్కృతిక విభాగం ఏర్పాట్లు, అతిదుల సన్మానం వంటి భోజనాల్లో శాఖహారం, నాన్ వెజ్, పూజ వంటి 20రకాల విభాగాలకు ప్రత్యేకంగా ఒక్కోదానికి నలుగురేసి ఇంచార్జీలను నియమించినట్టి అయన వివరించారు.

**నభూతోనభవిషత్ ...**ఖమ్మంలో  సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో జరపతలపెట్టిన సకల ఉద్యోగుల సమ్మేళనం యావత్ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని ఏలూరి పేర్కొన్నారు. అన్ని డిపాట్టుమెంట్లు ఇందులో




భాగస్వామ్యం అవుతునందున కింది స్థాయి నుండి ఉన్నత స్థాయి ఉద్యోగులు కుటుంబాలతో పాటుగా హాజరావుటారని ఈ కారణాంముగా కార్యక్రమం విజయవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2018 లో ఇలాంటి కార్యక్రమంలో విజయవంతమైందని అలాంటి కార్యక్రమం ఏడే ళ్ల తర్వాత జరుగుతోందని ఉద్యోగులంతా విజయవంతం చేయాలని అత్యంత పట్టుదలతో ఉన్నారని ఇది జిల్లా ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనమని చెప్పారు... ఈ కార్యక్రమంలో జె ఏ సి  నాయకులు కొణిదెన శ్రీనివాస్, జమ్మి ఎస్ జయపాల్, గుంటుపల్లి శ్రీనివాస్, కాస్తాల సత్యనారాయణ, ఎం వేలాద్రి, మల్లెల రవీంద్ర, రాజేష్, కొమరగిరి దుర్గాప్రసాద్, చందాకాని రమణ యాదవ్ , శ్రీధర్ సింగ్, బుసా చంద్రశేఖర్,  గంగవరపు బాలకృష్ణ, వల్లపు వెంకన్న, ఎర్రా రమేష్,  పి నాగేశ్వరరావు, డాక్టర్ రత్నాకర్, దేవరకొండ సైదులు, మట్టా శ్రీను, కె కృష్ణారావు, విజయ్, శ్రీనివాసరావు, ఏలూరి కొనార్, తాళ్లూరి శ్రీకాంత్, సగ్గుర్తి ప్రకాష్, జంగం లక్ష్మణరావు, పెద్దినేని రాధాకృష్ణ,  రవిచంద్ర ,ఆంజనేయులు, బిక్కునాయక్, వెంటేశ్వర్లు, వేణు, లలిత కుమారి, వీణా కుమారి, సుమమాలిని, ప్రమీల,  పాల్గొన్నారు...

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**-దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే తీర్చిదిద్ద బడుతుంది, - మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి**

**-చిలుకూరు పాఠశాలకు నాలుగు ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలిపిన - మాజీ సర్పంచ్ నిడమానూరు సంధ్య**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

మధిర మండలంలోని చిలుకూరు పాఠశాలలో సుధీర్ఘ కాలంగా విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయుని అధ్యక్షతన ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర రూరల్ ఎస్ఐ బి లక్ష్మీ భార్గవి హాజరయ్యారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే తీర్చిదిద్దబడు తుందని అన్నారు. ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లిన సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. ఉత్తమ విద్య బోధన తోనే ఉపాధ్యాయులు ప్రత్యేక గుర్తింపు పొందుతారని, పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. మాజీ సర్పంచ్ నిడమనూరు సంధ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు బదిలీ సహజమని బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు పాఠశాలకు ఎనలేని సేవలు చేశారని మంచి ఫలితాలు తీసుకువచ్చారని వారి సేవలను కొనియాడారు. బదిలీపై వెళ్లిన నూతన పాఠశాలలో కూడా రెట్టింపు ఉత్సహంతో పని చేయాలనీ అన్నారు. చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అవసరమైన నాలుగు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిన తెలంగాణ







రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి గ్రామం ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బదిలీ అయిన వూట్ల శంకర్రావు, మల్లెల శ్రీనివాస్, వూట్ల రాధాకృష్ణ, మాచారపు కళావతి, కుర్రకోపు సుజాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విశ్రాంత ఉపాధ్యాయులు రావిరాల లక్ష్మణరావు, మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు రావిరల సత్యనారాయణ, బండారు మల్లికార్జున రావు, నిడమానూరు వెంకటేశ్వరరావు, జానపాటి పుల్లయ్య, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆడపడుచుల గొప్ప పండుగ అట్ల తద్దె

**-ఉపవాసం,వాయనాలు, ఉల్లాసంగా ఆటపాటలు**

**-పల్లె గ్రామాల్లో ఉయ్యాల ఊగుతూ సందడి**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్20)మండలంలోని పల్లె గ్రామాలో మహిళలు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో అట్లతద్ది ఒకటి. ఆదివారం ఆడపడుచులు అందరూ అట్లు ఒకరికొకరు వాయనంగా ఇచ్చి పుచ్చుకుంటారు. గ్రామీణ ప్రాంతాల్లో అట్లతద్ది వేడుకలుఅట్లతద్ది పండుగ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది అట్లు. పండుగ సందర్భంగా అట్లు పోసుకుని పేరాంటాళ్లు(ఇరుగుపొరుగు) ఒక చోటకు చేరి వాటిని ఒకరికొకరు వాయనంగా ఇచ్చిపుచ్చుకుంటారు. వాయనం ఇచ్చే సందర్భంలో ఇచ్చేనమ్మ వాయనం... పుచ్చుకుంటున్నమ వాయనం... అంటూ 11 అట్లు వడిలో పెడతారు.

**పల్లె గ్రామ ప్రాంతాల్లో అట్లతద్ది సందడి**

పల్లె గ్రామ ప్రాంతాల్లో అట్లతద్ది వేడుకలు చాలా ఉత్సాహంగా సందడిగా నిర్వహిస్తారు. ఇళ్ల దగ్గర ఉన్న చెట్లకు పెద్ద పెద్ద ఉయ్యాలలు కట్టి సంతోషంగా ఊగుతారు. "అట్లతద్ది ఆరట్లు%ౌ%ముద్దపప్పు మూడట్లో" అంటూ తెలుగింటి ఆడపడుచులు ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ అట్లతద్ది. ఆశ్వయుజ బహుళ తదియ నాడు అట్లతద్ది జరుపుకుంటారు. స్త్రీలు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో ఇదీ ఒకటి. ఈ పండుగని గోరింటాకు పండుగ,ఉయ్యాల పండుగ అని కూడా పిలుస్తారు. దక్షిణాది వాళ్ళు అట్లతద్ది జరుపుకుంటే ఉత్తర భారతీయులు కర్వా చౌత్ వేడుక చేసుకుంటారు. పెళ్లి కాని యువతులు తమకు మంచి జీవిత భాగస్వామి రావాలని ఈ వ్రతం ఆచరిస్తారు. పెళ్లయిన స్త్రీలు తమ భర్త దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుకుంటూ.. ఈ నోము జరుపుకుంటారు. పొద్దున్నే లేచి ఆడవాళ్లు ఇంటిని శుభ్రం చేసుకుని స్నానం ఆచరించి పూజ చేసుకుంటారు. అమ్మవారికి అట్లు నైవేద్యంగా సమర్పిస్తారు. మూడు రోజుల నుంచి జరిగే అట్లతద్దె పండగ ఆదివారంతో ముగిసింది. గౌరీదేవిని పూజిస్తారు. శివుడిని భర్తగా పొందాలని గౌరీదేవి చేసిన తొలి వ్రతం ఇదేనని పురాణాలు చెబుతున్నాయి. స్త్రీలు సౌభాగ్యం కోసం చేసుకునే వ్రతం ఇది. కుజ దోషం తొలగిపోతుంది.

ఎందుకంటే ఈరోజు నైవేద్యంగా సమర్పించే అట్లు అంటే కుజుడికి మహా ప్రీతి. వీటిని నైవేద్యంగా సమర్పించడం వల్ల వైవాహిక జీవితంలో ఎటువంటి అడ్డంకులు రావని, దోషాలు తొలగిపోతాయని నమ్ముతారు. అట్లు వేసేందుకు ఉపయోగించే మినుములు,బియ్యం కూడా గ్రహాలకు సంబంధించినవే. మినుములు రాహువుకు చెందితే బియ్యం చంద్రుడికి సంబంధించినవిగా చెప్తారు. గర్భ దోషాలు,గర్భస్రావము





వంటి సమస్యలతో బాధపడుతున్న వాళ్లు అట్లతద్ది రోజు అట్లు వాయనంగా ఇరుగుపొరుగుకి సమర్పించాలి. ఇలా చేస్తే గర్భధారణ సమస్యలు తొలగిపోతాయని నమ్ముతారు.

**అట్లతద్దె పూజా విధానం**

అట్ల తద్ది రోజు ఇంట్లో తూర్పు దిక్కున మండపాన్ని ఏర్పాటు చేసుకొని గౌరీదేవిని ప్రతిష్టించుకుని పూజ చేయాలి. మొదటిగా వినాయక పూజ చేసిన అనంతరం గౌరీదేవిని పూజించాలి. ధూప, దీప, నైవేద్యాలు సమర్పించాలి. గౌరీదేవికి సంబంధించిన మంత్రాలు, శ్లోకాలు పఠించాలి. మరలా సాయంత్రం చంద్రోదయం అయిన తర్వాత పూజ చేసి 11 అట్లు నైవేద్యంగా పెట్టి ముత్తైదువులకు వాటిని వాయనంగా ఇవ్వాలి. 11 పండ్లు తింటూ,11 మార్లు తాంబూలం వేసుకుని,11 మార్లు ఊయల ఊగుతారు. అందుకే దీనిని ఉయ్యాల పండుగ అని కూడా పిలుస్తారు. ముందు రోజే మహిళలంతా తమ చేతులకు,పాదాలకు గోరింటాకు పెట్టుకొని సందడిగా ఉంటారు.

**విశ్వనాథపల్లిలో అట్ల తద్దె**

అట్లతద్ది పండుగను కారేపల్లి మండలం విశ్వనాథపల్లి లో ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా మహిళలు ఒక దగ్గరకు చేరి పూజలు చేస్తూ ఆటపాటలతో సందడి చేశారు. ముత్యాల రాజమ్మ, వలవినేని హైమావతి,చెరుకుమల్ల నిర్మల,నున్న రోజా కొండబాల సరూప అనిత దమ్మాలపాటి వసంత,తమ్మినీడి స్నేహిత,వెల్లంకి పద్మావతి,గంట వసంత పేరుతో తద్దె పండుగను జరుపుకున్నారు.

# రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌కి శ్రీనిధి విద్యార్థిని ఎంపిక

**- శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ బి. అంజన బాబు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

ఆదివారం ఖమ్మం పటేల్ స్టేడియంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో జరిగిన పోటీలలో అండర్ -17 ఖో ఖో బాలికల విభాగంలో శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ 10వ తరగతి విద్యార్థిని దుర్గా భవాని ఎంపిక అయినట్లు పాఠశాల సెక్రటరీ & కరస్పాండెంట్ బి. అంజన బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అంజన్న బాబు మాట్లాడుతూ స్కూల్ జోనల్ గేమ్స్ లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి గేమ్స్ కు ఎంపికై ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి పోటీలకు జరిగిన ఎంపికలో ఖో ఖో పోటీలలో విశేషంగా రాణించి రాష్ట్రస్థాయికి పోటీలకు అర్హత సాధించినట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లా తరపున 3 సార్లు రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలలో రెండు సార్లు పాల్గొనడం జరిగిందని తెలియజేశారు. పాఠశాల డ్కెరెక్టర్ చిన్నకేసీ. చందు దుర్గాభవానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. తమ స్కూల్ విద్యార్థినిని రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యేలా చక్కని తర్ఫీదు అందించిన పాఠశాల ఫిజికల్ డ్కెరెక్టర్ శివను పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# ఇచ్చిన హామీలు అమలు చేయలేని అసమర్థత ప్రభుత్వం

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య**

**-రైతు భరోసా కోసం రోడ్డెక్కిన బీఆర్ఎస్ శ్రేణులు**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని అసమర్థతప్రభుత్వం అని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య అన్నారు. మండల కేంద్రంలో రైతు భరోసా ఎగవేత పై ఆదివారం నిరసనకార్యక్రమం చేపట్టారు. తొలుత పార్టీ కార్యాలయం నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... అధికారం కోసం ఇవ్వలేని హామీలను గుప్పించి... అధికారం రాగానే వాటిని విస్మరించారని అన్నారు. వర్షాకాలం లో ఇవ్వాల్సిన రైతు భరోసా ను ఎగనామం పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. వంద రోజులలోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి...అమలు చేయకపోవటం పెమండిపడారు. మంత్రి తుమ్మల కరీపుకు రైతు భరోసా లేదని చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే ఇవ్వకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి డాక్టర్ శ్రీనివాసరావు,సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి ,నాయకులు వెన్నబోయిన శ్రీనివాసరావు,యాతాకుల భాస్కర్, మరికంటి రేణు బాబు,భూక్య సుధాకర్,పాకనాటి గోపిరెడ్డి,కొండ కనక ప్రసాద్, అజయ్,ఖాజా మొహీనుద్దిన్ తదితర నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దేవాలయ అభివృద్ధి కొరకుమెమోరాండం అందజేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర

**–బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు ఆదివారం కేంద్ర పర్యటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ ని కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ గ్రామలో ఉన్న సింగాబుపాలెం చెరువు అభివృద్ధి, ఖమ్మం జిల్లాలోని ఖమ్మం స్తంభాద్రి గుట్ట లక్ష్మీనరసింహస్వామి టెంపుల్, జమలాపురం వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధి కొరకు మెమోరాండం అందజేసారు.**



**ఖమ్మం, సూర్య బ్యూరో**

ఖమ్మం జిల్లా ఖమ్మం నగరం నడిబొడ్డున ఉన్నటువంటి స్తంభాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి కొరకు, మరియు మధిర అసెంబ్లీ పరిధిలోని ఎర్రుపాలెం మండలంలో, జమలాపురం గ్రామంలో, ఉన్నటువంటి సుప్రసిద్ధ స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కొరకు, అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ గ్రామపంచాయతీ లో, ఉన్నటువంటి సింగభూపాలెం చెరువుల అభివృద్ధి కొరకు ఈరోజు కేంద్ర పర్యాటకశాఖ మంత్రి గజేంద్ర సింగ్ శేకావత్ ని బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగినది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 2500 ఎకరాల వ్యవసాయ భూమికి నీటి వసతిని కల్పిస్తూ 1248 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సింగభూపాలెం చెరువును ఇటీవల సందర్శించానని దాని చుట్టూ పచ్చదనం మరియు సుందరమైన ప్రకృతి దృశ్యాలు ఎంతో ఆహ్లాదంగా ఉన్నాయని ఈ చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసినట్లయితే ఆ చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగులకు ఉపాధి హామీ కల్పించినట్లు అవుతుందని, ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చునని, అలాగే ఖమ్మం జిల్లా, ఎరుపాలెం మండలంలోని, జమలా పురం గ్రామంలో, స్వయంభుగా వెలసి నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని ప్రజలు చిన్న తిరుపతిగా పిలుస్తారని, ఈ పురాతన దేవాలయం అద్భుతమైన నిర్మాణ శైలి కలిగి ఉండి గొప్ప చరిత్ర కలిగినదని, ఈ ఆలయాన్ని విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు పునరుద్ధరించారని దీని ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా అభివృద్ధికి తోడ్పడాలని కృష్ణా నదికి ఉపనది అయిన మున్నేరు నదికి సమీపంలో, స్తంభం నుండి స్తంభాద్రిగా కాలక్రమమైన ఖమ్మం నగరంగా పిలువబడుతూ గొప్ప వాస్తు శిల్పం మరియు గొప్ప చరిత్ర కలిగి హిరణ్య కశ్యపుని సంవరించడానికి స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామిగా ఉద్భవించాడని ఇక్కడి ప్రజల విశ్వాసమని ఈ మూడు ప్రాంతాలకు అక్కడ త్రాగునీటి సౌకర్యం, సందర్శకులకు పరిశుభ్రమైన విశ్రాంతి గదులు ఏర్పాటు చేయడం వలన, మరియు ట్రావెల్ ట్రేడ్ అసోసియేషన్ లను ఉపయోగించుకోవడం, ద్వారా ఆ చుట్టూ ఉన్నటువంటి ప్రజల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చు అని అదేవిధంగా నిరుద్యోగులకు అపారమైన ఉద్యోగ అవకాశాలను సృష్టించవచ్చునని వారికి వివరిస్తూ మెమోరాండం ఇవ్వడం జరిగినది. దానికి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్రషింగ్ శేఖావత్ సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాల గురించి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడుతానని చెప్పడం జరిగినది.

# బడావో బంజారా షోజేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల పంపిణీ






**ఖమ్మం,సూర్య రూరల్,**

గత అక్టోబర్ నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన మండలంలోని జలగం నగర్ గ్రామానికి చెందిన వరద బాధిత కుటుంబాలకు బడావో బంజారా షోజేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా బడావో బంజారా ఫోజేర్ ట్రస్ట్ సేవా సంస్థ ఫౌండర్ డైరెక్టర్ భూక్య లాజరస్ లాల్ సింగ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ భూక్య ఆనంద్ ప్రేమ్ సాగర్ సింగ్, కార్యనిర్వాహకులు భూక్య సోలోమోన్ లు వరద బాధితులకు నిత్యాసర సరుకులను పంపిణీ చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా మానవతా దృక్పథంతో ఈ సహాయాన్ని అందించినట్టు తెలిపారు. ఇబ్బందుల్లో ఉన్న వారికి సహాయం చేయటం ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలతో పాటు బడావో బంజారా షోజేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న వరద బాధితులను ఆదుకోవడం గొప్ప పరిచర్యగా భావించినట్టు తెలిపారు. ఈ ఈ సందర్భంగా తమకు సహాయ సహకారాలు అందించిన ట్రస్ట్ బాధ్యులు, పోలీసులకు వరద బాధితులు, గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధులు భూక్య పూలబాయి లాజరస్, డాక్టర్ భూక్య విజయ్, భూక్య మల్సూర్ నాయక్, బాలరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# టీవీఎస్‌ను డి కొట్టిన బైక్

**–ఒకరు మృతి, ఇద్దరుకి గాయాలు**



**సత్తుపల్లి మేజర్/ వేంసూర్ సూర్య న్యూస్:**

వేంసూర్ మండల పరిధిలోని కల్లూరుగూడెం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదం లో ఒకరు మృతి చెందిగా ఇరువురికి తీవ్ర గాయాలు అయిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది . స్థానిక ఎస్. ఐ వీరప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం శేంబునిగూడెం గ్రామానికి చెందిన పెద్దబోయిన జామలయ్య టీవీఎస్ మొపేడ్ పై పండ్ల వ్యాపారం చేస్తుంటాడు వ్యాపారం ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్తుండగా కల్లూరుగూడెం పంచాయితీ గొల్లగూడెం గ్రామానికి చెందిన చిలక. గోపి (25),రచూరి. వంశీలు ఫ్యాషన్ ప్లస్ బైక్ పై గూడూరు వైపు వెళ్తుండగా కల్లూరుగూడెం గ్రామ శివారులో టీవీఎస్ మొపేడ్ పై వెళ్తున్న వ్యక్తిని వెనుక నుంచి డీ కొట్టారు. దీంతో చిలక గోపి రోడ్డుపై పడి తలకు బలమైన గాయాలు అవ్వడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వంశీకి, మొపేడ్ పై వెళ్తున్న జామలయ్యకు తీవ్ర గాయాలు అవ్వగా 108 ద్వారా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్. ఐ వీరప్రసాద్ తెలిపారు.

# లోక కళ్యాణ కోసం , సనాతన ధర్మం రక్షణ కోసం గాయత్రి పరివార్ వారిచే గాయత్రి హెూమం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఇల్లందు క్రాస్ రోడ్ జల ఆంజనేయ స్వామి ఆలయంలో లోక కళ్యాణ కోసం, సనాతన ధర్మం రక్షణ కోసం 24 హెూమ గుండాలు 96 మంది దం పతులతో విశ్వహిందూ పరిషత్ ఖమ్మం వారి ఆధ్వ ర్యంలో గాయత్రి పరివార్ వారిచే గాయత్రి హెూమం ఘనంగా నిర్వ హించారు. అనంతరం ప్రసాద విత రణ జరిగి ంది. భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొని హెూమని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోనాల రామకృష్ణ, కార్యదర్శి బొడ్డు కృష్ణ, కోశాధికారి పసుమర్తి రవి, నగర అధ్యక్ష టీవీ రాజు, కార్యదర్శ సామినేని శ్రీనివాస్, మహిళా అధ్యక్షులు కొనకంచి నాగమణి, పరిషత్ కార్యకర్తలు, గాయత్రీ పరివార్ కార్యకర్తలు, తిరుమల తిరుపతి ధర్మ రక్ష ప్రతినిధులు, జల ఆంజనేయ ఆలయ కమిటీ వారు, వివేకానంద ఇన్స్టిట్యూట్ సభ్యులు, వివిధ హిందూ ధార్మిక సంస్థల ప్రతినిధులు, భక్త బృందాలు పాల్గొన్నారు.

# రాష్ట్ర పెన్షనర్ల సమస్యలను పరిష్కరించండి

**–పెన్షనర్ల సంఘం డిమాండ్**




**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :**

చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ పింఛన్దారుల సమస్యలను తక్షణ0 పరిష్కరించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసి యేషన్ (ఎస్ పిఏటి) ఖమ్మంజిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య డిమాండ్‌చేశారు. పెన్షనర్ల సంఘం సమావేశం ఆదివారం స్థానిక రోటరీ నగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. సమావేశంలోపరిశ పుల్లయ్య మాట్లా డుతూ పెన్షనర్ల సమ స్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి సానుకూల ధృక్ప థంతోఆలో చించాలని విజ్ఞప్తి చేశారు. పెండింగ్లో ఉన్న ఐదు విడతల కరువు భత్యం నగదు రూపంలో చెల్లించాలని, పిఆర్సిని సత్వరం విడుదల చేయాలని పుల్లయ్య కోరారు. పెన్షనర్లు అనారోగ్యానికి గురైనప్పుడు వైద్య సాయం పొందెందుకు ఇబ్బందులు ఎదురవు తున్నాయని అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని,పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని సమావేశం డిమాండ్ చేసింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి కృష్ణమూర్తి, ఆర్థిక కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు శరత్ బాబు కృష్ణకుమారి, సత్యం, అబ్దుల్ జబ్బార్ గుబ్బల వెంకటేశ్వర్లు గుర్రాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వివాహం సందర్భంగా సేవా తత్పరత కార్యక్రమాలు

**–కాబోతున్న పెళ్లికూతురు రాహిల వినూత్న ఆలోచన**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ప్రముఖ విద్యావేత్త , ప్రముఖ న్యాయ నిపుణులు మహమ్మద్ అసద్ , నస్రిన్ సుల్తానా దంప తుల పెద్ద కుమార్తె రాహిలా ఇరం వివాహం ఈనెల 27వ తేదీన జరగనున్న సందర్భంగా పురస్కరించుకొని.... కాబో తున్న పెళ్లికూతురు రాహిల్లా వినూత్న ఆలోచన చేశారు. తన వివాహం సందర్భంగా ఒక వారం పాటు సేవ తత్పరత కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఆమె ఆలోచనలకు తల్లితండ్రులు అసద్, నస్రీన్ లు స్వాగతించారు నేటి నుండి అనగా ఈ ఆదివారం నుండి ఆ సేవ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత నేడు రాత్రి స్థానిక ఇస్లామియా దారుల్ ఉలుం, ఇందాదుల్ ఉలుమ్, తాలిముల్ ఇస్లాం ధార్మిక పాఠశాలలో పేద విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ విధంగా ఒక వారం వివిధ రకాల సేవ కార్యక్రమాలు చేపట్టనున్నారు. పెళ్లికూతురు రాహిలా వినూత్న ఆలోచనను అనేక మంది స్వాగతిస్తూ , అభినందనలు ప్రకటిస్తున్నారు. ప్రతి ఒక్కరు కూడా ఈ విధంగా తమ వివాహాన్ని ఒక చిరస్మరణీయ గుర్తుగా మలుచుకోవడం మంచి నిర్ణయం గా పేర్కొంటున్నారు.

# నవంబర్ 5న ఖమ్మంలో గిరిజన సమ్మేళనం



జయప్రదం చేయాలని కోరిన మధు,ఇస్రా

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** నవంబర్ 5న ఖమ్మం లో జరిగే గిరిజన సమ్మేళనాన్ని విజయవంతం చెయ్యాలని గిరిజన సంఘం నాయకులు బానోత్ మధు,మాజీ ఎంపీటీసీ బానోత్ ఇస్రా సంయుక్త ప్రకటనలో కోరారు. మండల పరిధిలోని కొమ్ముగూడెంలో గిరిజన సమ్మేళన కరపత్రాలను విడుదల చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంఘం వ్యవస్థాపక నాయకులు గుగులోత్ ధర్మా నాయక్ వర్ధంతి సందర్భంగా నవంబర్ 5న ఖమ్మంలో జరిగే గిరిజన సమ్మేళనాన్ని నిర్వహించతలపెట్టమని,ఈ సమ్మేళనంలో వివిధ గిరిజన సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు.సంఘ వ్యవస్థాపక నాయకులు గుగులోత్ ధర్మా నాయక్ విద్యార్థి దశలోనే వామపక్ష భావాలకు, ఉద్యమ పోరాటాలకు ఆకర్షితులై విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని తుదిశ్వాస విడిచే వరకు ప్రజా ఉద్యమాలు నిర్వహించారని గుర్తు చేసారు.జూలూరుపాడు మండలానికి మొదటి జడ్పీటీసీ గా ప్రజా సేవా చేసారని తెలిపారు.గిరిజన సంఘం ఏర్పాటు చేసి మొదటిసారిగా ఉమ్మడి రాష్టం లోనే కూసుమంచి మండల కేంద్రంలో 10 వేల మంది గిరిజనులతో భారీ భాహిరంగ సభ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని, తండాలను గ్రామ పంచాయితీలుగా చేయాలని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ధర్మా పాదయాత్ర చేసారని అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి గిరిజన పోడు సమస్యపై పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు.ఖమ్మంలో బంజారా భవన్ నిర్మాణంలో ధర్మా కీలక పాత్ర పోషించారని,అయన సేవలను మననం చేసుకునేందుకు గిరిజన సమ్మేళనం ను ఏర్పాటు చేయడం జరిగిందని, సమ్మేళనంలో గిరిజన సంస్కృతి, సంప్రదాయం, బంజారా నృత్యాలు ఉంటాయని గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు లకావత్ శ్రీను, భానోత్ రూప, భూక్యా బిచ్చు, భానోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోండి

ఈ నెల 25వ తేదీన ముగిస్తున్న గడువు

మైనార్టీ జిల్లా అధ్య క్షులు ఎండీ యాకూబ్ పాషా



**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ ) –** కేంద్ర ప్రభుత్వం ఈ నెలలో ప్రవేశ పెట్టిన 'ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్' పథకానికి జిల్లాలోని అర్హులైన యువకులు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని భద్రాది కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఇంటర్న్‌షిప్ కు ఎన్నికైన యువకులకు స్టైపెండ్ కింద ముందుగా 6000 రూపాయలు అనంతరం ప్రతి నెల 5000 చొప్పున స్టైఫండ్ కేంద్రం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు . పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ పాలిటెక్నిక్ డిప్లొమా, బీకామ్, బీసీఏ, బీబీఏ,బీ. ఫార్మసీ చదివిన 21 నుండి 24 ఏండ్ల మధ్య వయస్సు కలిగి సంవత్సర ఆదాయం 8లక్షలు లోపు ఉన్న వారు మాత్రమే ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దేశం లోని 500 ప్రసిద్ధ కంపెనీలు ఈ యొక్క ఇంటర్న్‌షిప్ అందించడంలో భాగ స్వాములుగా ఉన్నారని అన్నారు. ఆసక్తి గల యువకులు తమ ఆధార్ కార్డ్ లింక్ అయి ఉన్న ఫోన్ నంబరు తో ఈ నేల 25 లోపు తమ వివరాలు వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ యొక్క ఇంటర్న్‌షిప్ పథకమునకు ఎన్నికైనా యువకులకు తాము నమోదు చేసుకున్న కంపెనీ, దరఖాస్తుదారుని సొంత జిల్లా లోని తాము నివాసిస్తున్న ప్రాంతంలో ఒక సంవత్సరం పాటు అవకాశం కల్పిస్తారని అన్నారు. కావున అన్నీ వర్గాలకు చెందిన వారు ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర సమాచారం కొరకు 8520860785 కు సంప్రదిం చాలని కోరారు.

# ప్రభుత్వ పథకాలు ప్రచారంలో సోషల్ మీడియా పాత్ర కీలకం









సోషల్ మీడియా ప్రభుత్వ, పార్టీ, కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి

సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు నవీన్ పెట్టం

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండలాల అధ్యక్షులు కీలక పాత్ర పోషించాలని. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ ( అధ్యక్షుడు) నవీన్ పాంట్య అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేస్తున్న సోషల్ మీడియా మండలాల కోఆర్డినేటర్లతో హైదరాబాద్ గాంధీభవన్ లో రాష్ట్ర కోఆర్డినేటర్ నవీన్ పెట్టం సమావేశం ఏర్పాటు చేసి సోషల్ మీడియా ద్వారా అనుసరించాల్సిన విధి విధానాల గురించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, అశ్వరావుపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ చీకటి శ్రీనివాసరావు, ఆద.ˊవంˊయంలో నియోజకవర్గంలోని చˊంద్రˊుగొండˊ, అన్నపురెడ్డిపల్లి, ములకలపల్లి, దమ్మపేట, అశ్వరావుపేట, ఐదు మండలాల కోఆర్డినేటర్లు శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కోఆర్డినేటర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, యూట్యూబ్ ద్వారా ప్రజల్లో విస్తృతంగా తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు ప్రజలకు అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత సోషల్ మీడియాదే అన్నారు. కొంతమంది కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తున్నారని. అలాంటి తప్పుడు ప్రచారాలను సమూలంగా తిప్పి కొట్టాలని సూచించారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు రాష్ట్ర ప్రభుత్వం అలాగే కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల కోఆర్డినేటర్లు బడుగు వెంకటేష్ (చిన్ని ), మణికంఠ యాదవ్, ఎస్డి రషీద్, తదితరులు పాల్గొన్నారు.

# టి యు సి ఐ లో విలీనం ఐ ఎఫ్ టి యుతో ఎలాంటి సంబంధం లేదు





**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )–** భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ ఎఫ్ టి యు అవగాహనను, సంస్థ రాజకీయ విధానాలను విభేదిస్తూ కొంతమంది ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో బయటికి వెళ్లిన ఒక విభాగం ఇఫ్టూ పేరుతోనే సంస్థను ఏర్పాటు చేసుకొని కొనసాగుతూ ఆ విభాగాన్ని టి యూ సి ఐ సంస్థలో విలీనం చేస్తున్నట్లు ఒక ప్రకటన జారీ చేశారు. ఈ ప్రకటనతో మాతృసంఘమైన ఇఫ్టూ కు ఎలాంటి సంబంధం లేదని లిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వర్ రావు తెలిపారు.లి ఈ ప్రకటన ఐ ఎఫ్ టి యు శ్రేణులను,కార్మిక వర్గాన్ని గందరగోళానికి గురి చేస్తున్నది. కనుక ఈ ప్రక్రియ విప్లవ కార్మిక సంఘమైన ఇఫ్టూ జాతీయకమిటీతో కానీ, తెలంగాణ రాష్ట్రకమిటీ కానీ ఎలాంటి సంబంధం లేదని మరోసారి భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఇఫ్టూ ) తెలంగాణ రాష్ట్ర కమిటీల తరపున స్పష్టం చేస్తున్నాం. 1977లో అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో ఆవిర్భవించిన భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఇఫ్టూ ) నాటి మౌలిక అవగాహనకు కట్టుబడి, కార్మిక వర్గ విముక్తి కోసం, నూతన ప్రజాస్వామిక విప్లవ రాజకీయ దృక్పథంతో జాతీయ స్థాయిలోనూ తెలంగాణ రాష్ట్రంలోనూ కృషి చేస్తుందని మరోసారి ప్రకటిస్తున్నది. కార్మిక వర్గ శ్రేణులు ఐ ఎఫ్ టి యు సంస్థ వెనకాల దృఢంగా నిలబడాలని కోరుతున్నాం. ముఖ్యంగా ఐ ఎఫ్ టి యు శ్రేణులు మరింత ఐక్యంగా దృఢంగా సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా అధ్యక్షులు మోత్కూరి మల్లికార్జునరావు,సహాయ కార్యదర్శి వెంకటమ్మ నాయకులు కృష్ణ,మంగ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆర్యవైశ్యులకు ఆర్థిక సహాయం





**పాల్వంచ ,సూర్య (మేజర్ న్యూస్ )–** పాల్వంచ మండలంలోని వాసవి కళ్యాణ మండపంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య వివాహ సహాయ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలైన ఆర్యవైశ్యులకు విద్య కు ట్రస్ట్ సభ్యులు ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందించారు . జిల్లా పరిధిలో 9 మండలాల్లో 44 మంది ఆర్యవైశ్య విద్యార్థులకు చెందిన నిరుపేదలకు 2,31,000 రూపాయలు అందజేశారు. ఈ ట్రస్టు ద్వారా గత పది సంవత్సరాల నుండి నిరుపేద విద్యార్థులకు సుమారు 15 లక్షల రూపాయలు ఇప్పటివరకు అందజేసిన ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు .రాబోయే కాలంలో ఇంకా ఆర్యవైశ్య నిరుపేద విద్యార్థులకు, వివాహ%శీ% చేసుకునేందుకు , చదువుకునేందుకు ఆర్థిక సహాయం చేసేందుకు ట్రస్ట్ ముందంజలో ఉంటుందని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ ట్రస్టు ద్వారా పలువురు దాతలు ఆర్థిక సహాయం అందించారు. ఈ ట్రస్టు ద్వారా ఇప్పటివరకు 30 లక్షల రూపాయలు సమకూర్చుకుందని రాబోయే కాలంలో మరి కొంతమంది పేదలకు ఆర్థిక సహాయం అందించి తోడ్పాటు అందించేందుకు వాసవి ఆర్యవైశ్య వివాహ సహాయ ముందు ఉంటుందని ట్రస్ట్ సభ్యులు అన్నారు .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు దారా రమేష్, దారా ధీరజ్, తల్లాడ ఉపేందర్ ఆర్యవైశ్య జిల్లా వైస్ ప్రెసిడెంట్. కూర శ్రీధర్ వాణిజ్య విభాగ్ చైర్మన్,చారు గుండ్ల దేవి ప్రసాద్ శ్రీ వాసవి ఆర్యవైశ్య సహాయ ట్రస్ట్ సభ్యులు, కార్యదర్శులు ఆర్య వైశ్యులు నిరుపేద విద్యార్థులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



12

సోమవారం 21, అక్టోబర్ 2024

# ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)** – జ్వరం వచ్చిపోయిన తర్వాత తీవ్రమైన కీళ్ల కాళ్లు ఒళ్ళునొప్పులతో బాధపడుతున్న మర్కోడు పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు ప్రముఖ వ్యాపారవేత్తలు శ్రీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ జనరల్ మర్చంట్ ఆర్యవైశ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి అనుమోల వెంకటేశ్వరావు, శ్రీ బాలాజీ ట్రేడర్స్ వెలిశాల రామ్మూర్తి ఆధ్వర్యంలో 500 మంది ప్రజలకు ఉచితంగా ఆదివారం ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మర్కోడు గ్రామ ప్రజలు చాలామంది నొప్పులతో, బాధపడటం చూసి మానవత దృక్పథంతో ముందుకు ఉచిత ఆయుర్వేద మందులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పాత్రికేయులు వెంకటేశ్వర్లు, శేఖర్, సతీష్, శ్రావణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్ల ను యువత సద్వినియోగం చేసుకోవాలి : ఏమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు సూర్య (మేజర్ న్యూస్) –** మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ల ను నియోజకవర్గం యువత సద్వినియోగం చేసుకోవాలని పినపాక %ఎశ్రీఖ% పాయం వెంకటేశ్వర్లు కోరారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో ని %ూజ% సెంటర్ ఏర్పాటుచేసిన 6 కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. యువతకు మరింత ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుచేసిన అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లో అత్యధిక కోర్సుల్లో ఈ విద్యా సంవత్సరానికి ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. మణుగూరు ఏటీసీ కేంద్రంలో ఏర్పాటుచేసిన కోర్సులలో మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్(1 సంవత్సరం), ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్(1 సంవత్సరం), ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్స్ (1 సంవత్సరం), బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్ ( మెకానికల్) (2 సంవత్సరాలు ), అడ్వాన్స్ %జచీజ% మిషనింగ్ టెక్నీషియన్(2 సంవత్సరాలు ), మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ (2 సంవత్సరాలు), కోర్సుల్లో ప్రవేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. పదో తరగతి పూర్తి చేసుకున్న వారు. ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చు అన్నారు. ప్రవేశం పొందదలిచినవారు. లో ఆన్లైన్ చేసుకొని తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో నేరుగా మణుగూరు ప్రభుత్వ ఐటిఐ కి వచ్చి ప్రవేశం పొందగలరు. ఈ అవకాశాన్ని పినపాక నియోజకవర్గం లోని యువతి యువకులు సద్వినియోగం చేసుకొని మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు.

# మండలంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సుడిగాలి పర్యటన





సీఎం ఫండ్స్ పంపిణీ

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** మండలంలోని పలు గ్రామాలలో స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆదివారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మిస్టిబండ గ్రామంలో ధనలక్ష్మి అనే మహిళకు చికిత్స నిమిత్తం రెండు లక్షల 25 వేల రూపాయలు మంజూరు చేయించి చెక్కును అందజేశారు అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కోకలకుంట పుల్లారావు నివాసానికి వెళ్లి ఆయన ఆరోగ్య గురించి తెలుసుకొని ఆయనను పరామర్శించారు ఈ క్రమంలోనే సీఎం సహాయనిధి నుండి మంజూరు చేయించిన రూ 60 వేలు చెక్కును మీసేవ రామారావు తండ్రిగారైన బాలస్వామి కి అందజేశారు గురవాయిగూడెం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన చైతన్య దశదినకర్మలో పాల్గొని మృతుడి కుటుంబ సభ్యులు ఓదార్చారు నాయుడుపేట గ్రామంలో సీఎం సహాయ నిధి నుంచి మంజూరు చేసిన 75 వేల రూపాయలు చెక్కును లబ్ధిదారుడు సుబ్బారావుకి అందజేశారు ఈ దిశలోనే ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తాటి సూరిబాబు దశదినకర్మ లో పాల్గొని సూరిబాబు చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు అనంతరం ముష్టిబండ గ్రామంలో ఇటీవల వివాహం జరుపుకున్న గుర్రాల హరినాథ్ లక్ష్మీ దంపతుల కుమార్తె దంపతులను అక్షతలు వేసి ఆశీర్వదించారు. వివాహ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే తో పాటు మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రావు గంగాధర్ రావు, చిన్న శెట్టి యుగంధర్, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు, పర్వత నేని ప్రసాద్, సాయిల నరసింహారావు, షుకూర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్ళపల్లి పోలీస్ స్టేషన్‌ను డిఎస్పి చంద్రబాను ఆకస్మిక తనిఖీ





**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) :** ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను ఇల్లందు డి.ఎస్.పి చంద్రబాను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్కు సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బంది విధులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టేషన్ పరిసరాలను పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారులతో సత్ప్రవర్తనతో ఉండాలని, సిబ్బంది విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆదివాసి గిరిజనుల అభివృద్ధికి అడ్డుపడుతున్న నక్సలిజంకు ఎవరు సహకరించకుండా, గ్రామాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని అన్నారు. యువత మత్తు పదార్థాలు మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేందుకు క్రీడలపై ఆసక్తి కలిగే విధంగా క్రీడా పోటీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ టి సురేష్ ఎస్సై ఇ రతీష్ ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరరావు హెడ్ కానిస్టేబుల్స్ కృష్ణమూర్తి రాజేశ్వరరావు కానిస్టేబుల్స్ ఎం శ్రీనివాస్ వై శ్రీనివాస్ ఉపేందర్ వెంకటేశ్వర్లు హోంగార్డులు కన్నయ్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కష్టాలను కన్నీళ్లను దిగమింగుకొని సింగరేణి మేనేజ్మెంట్ (మైనింగ్) ట్రైనీ అధికారిగా ఉద్యోగం సాధించిన మణుగూరుకు చెందిన భార్గవి



**మణుగూరు సూర్య మేజర్ న్యూస్ :** నేటి యువతకు స్ఫూర్తిదాయకం భార్గవి సింగరేణి సేవా సమితి సభ్యులు నా సర్ పాషా ప్రశంస కష్టాలను కన్నీళ్లను దిగమింగుకొని అమ్మ ఆశీస్సులతో నిన్న సింగరేణి యాజమాన్యం ప్రకటించిన నూతన బాహ్య ఉద్యోగ ఫలితాలలో సింగరేణి మేనేజ్మెంట్ ట్రైనీ (మైనింగ్) ఎక్స్ టర్నల్ అధికారిగా ఉద్యోగం సాధించిన మణుగూరు కు చెందిన భార్గవి ...వివరాల్లోకి వెళితే మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్ కు చెందిన కుంచపు పద్మ రాజేందర్ దంపతుల (వడ్డెర) కుమార్తె భార్గవి కి తొమ్మిదేళ్ళ ప్రాయంలోనే తండ్రి రాజేందర్ అనారోగ్యంతో చనిపోయాడు. అయినా తల్లి పద్మ అధైర్య పడక ఎవరిని చేయి చాచి అడగక కూలి నాలీ చేసుకుని మరియు మణుగూరు ఓసి లో కాంట్రాక్ట్ వర్కర్ గా కూడా పనిచేసి ఏకైక కుమార్తె భార్గవిని బీటెక్ మైనింగ్ చేయించింది. భార్గవి స్థానిక భరత్ విద్యానికేతన్ లో పదవ తరగతిలో తొంబయి శాతం మార్కులతో ఉత్తీర్ణురాలైంది, స్థానిక కృష్ణవేణి జూనియర్ కాలేజీలో తొంబయి మూడు పాయింట్ రెండు శాతంతో ఇంటర్ పాస్ అయ్యింది. అనంతరం కొత్తగూడెం కేఎస్ఎమ్ మైనింగ్ పాఠశాలలో బీటెక్ మైనింగ్ చదివి 8.56 సిజిపిఏ తో ఉత్తీర్ణురాలైంది. చిన్నతనంలోనే భర్త చనిపోయినా కూడా అధైర్య పడక కూలి చేసుకుని తన తల్లి తన ఉన్నతికి ఎంతగానో శ్రమిస్తున్న అంశాన్ని మనసులో పెట్టుకొని భార్గవి తన లక్ష్యాన్ని పూర్తి చేసుకొని సింగరేణి మైనింగ్ అధికారిగా ఉద్యోగం సాధించడం పట్ల పలువురు తల్లి కూతుళ్లను అభినందిస్తున్నారు. కరోనా సమయంలో సైతం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా తన కుమార్తె భార్గవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పద్మ పడిన తపన అమ్మ త్యాగానికి నిదర్శనం అని భార్గవి కూడా తన తల్లి ప్రోత్సాహంతో మైనింగ్ అధికారిగా ఉద్యోగం సాధించడం నేటి యువతకు ఎంతగానో స్ఫూర్తిదాయకం అని సింగరేణి సేవా సమితి సభ్యులు నా సర్ పాషా అభినందించారు. ఈ సందర్భంగా భార్గవికి పలువురు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలియజేశారు.

